Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్
IRS PUBLICATIONS irspublications12@gmail.com
శుక్రవారం, 16 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 68 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



## 'త్రివర్ణం' 'వివర్ణం'..!

### ఘనత వహించిన.. కమలం పార్టీ దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం ఈ చిత్రం..

విముక్తి పోరా టంలో వీసమెత్తు భాగస్వామ్యం లేని, పరివార్ గణం ..
కోట్లాది గుండెల్లో కొలువు తీరిన మువ్వన్నెల పతాకానికి మనసారా ఇస్తున్న అరుదైన గౌరవం..ఇది..!
ప్రాంతం ఏదైనా.. ప్రదేశం ఏమైనా.. స్వాతంత్ర్య దినోత్సవం రోజు..
ఎదనిండా.. ఒదిగి.. మంది నిండా..పొదిగి..
నిలువెత్తు నిటారుగా నిలవాలిసిన.. జాతీయ జండాను.. కమలం జెండా నీడన నేల బారుకు చేర్చటం..
సంఘీయుల దేశ భక్తికి.. సిసలైన తార్కాణం..
దేశ భక్తుల త్యాగాలు, ఆత్మబలి దానాలతో సాధించు కున్న స్వాతంత్ర్యంలో గోరుమందం త్యాగం లేకున్నా ..గోరుముద్దల విందారగిస్తున్న కమల దళం..
'త్రివర్ణం' కంటే తమ 'వర్ణమే' గొప్పదనే యోచన.. కలిగి ఉండటంలో వింతేముంది..?
జాతీయ జెండా ఔన్నత్యం విస్మరణ పాలవడంలో విచిత్రమేముంది..!?

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియాలో జాతీయ భాష హిందీ పదాలతో ట్రోల్ అవుతున్న.. ఈ పోస్టు యథాతథంగా తెలుగు అనువాదం తో 'సూర్య వాస్తవం' పాఠకుల కోసం.. పరిశీలన నిమిత్తం..

– సూర్యవాస్తవం, జనరల్ డెస్క్:–

### ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా
# భారత్

### తయారీ రంగంలో గ్లోబల్‌హబ్‌గా మారాలి

- ప్రపంచానికే అన్నంపెట్టె స్థాయికి భారత్ ఎదగాలి
- ప్రపంచం ఎదురుచూపులో భారత్‌ది ప్రత్యేకపాత్ర
- వికసిత్ భారత్ 2047' నినాదం.. 140కోట్ల మంది ప్రజలకల
- వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం
- దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
- అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట
- అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్
- వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్ల పెరుగుదల
- నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత
- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ సందేశం

వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ



న్యూఢిల్లీ,ఆగస్ట్15(సూర్యవాస్తవం):
భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు.2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని,

మిగతా 2లో..



# అభివృద్ధిని పట్టాలెక్కిస్తున్నాం

## దెబ్బతిన్న ఎపి బ్రాండ్‌ను నిలబెడతాం

## విధ్వంసం అయిన వ్యవస్థలను గాడిన పెడుతున్నాం

- అంతర్జాతీయనగరంగా అమరావతి నిర్మాణం
- 15శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యం
- నదుల అనుసంధానం మా ప్రభుత్వ విధానం
- ఐదేళ్లలో కోల్పోయిన స్వేచ్ఛను ప్రజలకు అందించాం
- ఉచిత ఇసుక విధానంతో ప్రజలకు మేలు చేసాం
- తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తి లేదు
- ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రం విధ్వంసం
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు
- నియంత పోకడలు..పరదా పాలనతో రావణకాష్టం
- ప్రభుత్వ భూములు, ఆస్తులు దోచుకున్నారు
- ఇసుక అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తాం
- రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది
- సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం
- నదుల అనుసంధానంతో నీటి సమస్యను తీరుస్తాం

విజయవాడలో స్వాతంత్ర్య ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు

గత ఐదేళ్లలో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టాయని అన్నారు. మళ్లీ పరిస్థితిని గాడిన పెట్టి, అభివృద్ధిని పట్టాలకు ఎక్కిస్తున్నామని, అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు.



విజయవాడ,ఆగస్ట్15(సూర్యవాస్తవం):
గత ఐదేళ్లుగా ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను అందించేందుకు కట్టుబడి ఉంటాం. ప్రజలకు ఉపయోగపడే విధానాలు రూపొందిస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టాం. 100 రోజుల ప్రణాళిక



టార్గెట్‌గా అన్ని శాఖల్లో సమీక్షలు చేస్తున్నాం. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన శాఖల్ని పునరుద్ధరిస్తున్నాం అని వివరించారు. 1857 కంటే ముందే బ్రిటిష్ దుర్మార్గపు పాలనపై తెలుగు నేల తిరుగుబాటు చేసిందని చరిత్రకారులు చెబుతున్నారు.. ఇది చైతన్యం కలిగిన ప్రాంతం. విభజనతో ఏర్పడిన నవ్యాంధ్రకు రాజధాని కూడా లేని పరిస్థితిలో నాడు పాలన ప్రారంభించాం. అటువంటి పరిస్థితి నుంచి ప్రభుత్వాన్ని పట్టాలెక్కించాం. మాకున్న అనుభవం, ప్రజల సహకారంతో కొద్ది కాలంలోనే నిలదొక్కుకున్నాం. 120కి పైగా సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచాం.

మిగతా 2లో..

## పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### పేదల పొట్టకొట్టి అన్న క్యాంటీన్ల మూసివేత
### గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన చంద్రబాబు

గుడివాడ,ఆగస్ట్15(సూర్యవాస్తవం):
ఐదేళ్ళ వైసీపీ పాలనలో సామాన్యుడు ఎన్నో కష్టాలు పడ్డాడని ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పేదవాడి ఆకలి తీర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెడితే ఎంతో మానసిక ఆనందం కలుగుతుందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లను వైసీపీ

మిగతా 2లో..



### ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్ ప్రయోగానికి
# కౌంట్‌డౌన్

నెల్లూరు,ఆగస్ట్15(సూర్యవాస్తవం):
నెల్లూరు జిల్లా శ్రీహరికోట నుంచి ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ మొదలయ్యింది. శుక్రవారం షార్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఉదయం ఉదయం 9.17 గంటలకు నింగిలోకి లాంచ్ చేస్తున్నట్టు ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా నింగిలోకి పంపనున్న ఈఓఎస్ -08 శాటిలైట్ ఉపగ్రహం భూ పరిశీలన చేస్తుందని వివరించారు. ఇందు కోసం ఎస్-ఎస్ఎల్వీ -డీ 3 ప్రయోగ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం ప్రయోగించనున్న రాకెట్ల వివరాలను వెల్లడించారు. నవంబర్‌లో గగన్‌యాన్ రాకెట్, నావిక్ శాట్ ప్రయోగం చేస్తున్నట్లు వివరించారు. ఈ ఏడాదిలో పీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగం ద్వారా ప్రోబ్ శాటిలైట్ నింగిలోకి వెళ్తుందని అన్నారు. నాసా వారి నిస్సార్ ప్రయోగాన్ని వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ, ఎం కె3, ఎల్వీఎం 3 రాకెట్ ప్రయోగాల ద్వారా నింగిలోకి విభిన్న ఉపగ్రహాలు పంపనున్నట్లు వివరించారు. మరో ఏడాదిలో రాడార్ ఇమేజింగ్ శాటిలైట్, జియో ఇమేజింగ్ శాటిలైట్, టెక్నాలజీ డెవలప్‌మెంట్ శాటిలైట్, టీడీఎస్ రాకెట్ ప్రయోగాలకు సిద్ధమవుతుందని చైర్మన్ సోమనాథ్ వెల్లడించారు.



### తిరుమల శ్రీవారి ఆలయంలో
# పవిత్రోత్సవాలు

శాస్త్రోక్తంగా ప్రారంభించిన అర్చకులు

తిరుమల,ఆగస్ట్15(సూర్యవాస్తవం):
తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు గురువారం నుంచి శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు తీసుకువచ్చి హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.

మిగతా 2లో..



## ట్రైనీ డాక్టర్‌ను క్రూరంగా హత్య చేశారు

మాజీ పీసీసీ అధ్యక్షులు శైలజానాథ్

అమరావతి,ఆగస్ట్15(సూర్యవాస్తవం):
వెస్ట్ బెంగాల్‌లో ట్రైనీ డాక్టర్‌ని అత్యాచారం చేసి అత్యంత క్రూరంగా హింసించి హత్య చేశారని ఏపీ మాజీ పీసీసీ అధ్యక్షులు శైలజానాథ్ అన్నారు. డాక్టర్ హత్యని నార్మల్ సంఘటనలా ట్రీట్ చేస్తున్నారని మండిపడ్డారు. దర్యాప్తుని చూస్తుంటే బాదేస్తుందని చెప్పారు. గురువారం నాడు విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో శైలజానాథ్ మీడియాతో మాట్లాడుతూ... కరోనా సమయంలో ఎంతో మంది డాక్టర్లు చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రైనీ డాక్టర్‌ని చాలా హింసించి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లికి కూతురి మొఖం కూడా చూపించలేదని వాపోయారు.

మిగతా 2లో..

## పవన్ చేతుల మీదుగా ఉద్యోగులకు సేవా పురస్కారాలు

కాకినాడ,ఆగస్ట్15(సూర్యవాస్తవం):
కాకినాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో సామర్లకోట ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డి చంద్రశేఖర్, ఆఫీసు సబార్డినేట్ వై.అప్పారావు లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతులు మీదుగా ఉత్తమ సేవా అవార్డు లు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ షాన్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరు సేవా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ

మిగతా 2లో..

## విజయవాడలో గవర్నర్ ఎట్ హోమ్

హాజరైన సిఎం, డిప్యూటి సిఎం



విజయవాడ,ఆగస్ట్15(సూర్యవాస్తవం):
పంద్రాగస్టు సందర్భంగా విజయవాడలోని రాజ్ భవన్‌లో గవర్నర్ జస్టిస్

మిగతా 2లో..

# ప్రజాసంపద దుర్వినియోగాన్ని సహించం

### గతంలో కర్నాటకకు అక్రమంగా ఎర్రచందనం
### కాకినాడలో జాతీయ జెండా ఆవిష్కరించిన పవన్‌కళ్యాణ్



కాకినాడ,ఆగస్ట్15(సూర్యవాస్తవం):
ప్రజా సంపద దుర్వినియోగం చేసిన వారిలో ఎవరినీ వదిలిపెట్టమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో ఎర్రచందనాన్ని కొట్ట ఇకర్నాటకలో అమ్ముకున్నారని అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కాకినాడ పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని పేర్కొన్నారు. శేషాచలం అడవుల్లో కొట్టేసిన ఎర్రచందనం కర్ణాటకలో అమ్ముకున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి షణ్ముఖ వ్యూహంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. మధ్యాహ్న భోజనానికి డొక్కా సీతమ్మ పేరు.. పేదల ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసే క్యాంటీన్లకు ఎన్టీఆర్ పేరు పెట్టామని పవన్ కల్యాణ్ వివరించారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పవన్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవవందాన్ని

మిగతా 2లో..

## తయారీ రంగంలో గ్లోబల్‌హబ్‌గా మారాలి

**మొదటిపేజీ తరువాయి..**

వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోటలో స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందని, దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని, యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని, భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుందన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటి వరకు రూ.9 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని, కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ థీమ్ తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని, భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని, శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. ఈ సందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సర్జికల్ స్ట్రైక్స్‌ను దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని, అభివృద్ధి బ్లూ ప్రింట్‌గా సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. 'నేషన్ ఫస్ట్.. రాష్ట్ర హిత్ సుప్రీం' సంకల్పంతో ముందుకెళ్తున్నామని, బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సంస్కరణలు అమలుచేశామని చెప్పారు. భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రపంచంలోనే బలమైందని అన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా 15 కోట్ల మందికి లబ్ధి చేకూరుతుందని, భారత్‌లో చిరు ధాన్యాలు ప్రపంచంలో అందరికీ చేరాలని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, వందల కొద్దీ స్టార్టప్‌లు వచ్చాయని, ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరో 10 కోట్ల మంది మహిళలు.. కొత్తగా స్వయం సహాయక సంఘాల్లో చేరారన్నారు. మౌలిక సదుపాయాల్లో పెను మార్పులు తీసుకొచ్చా మని, దేశ హితమే ప్రథమ ప్రాధాన్యమని ఆయన అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని, మన కలలు సాకారమయ్యే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. నూతన నేర చట్టాల్లో శిక్షల కంటే న్యాయానికే ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ ప్రమేయం అతితక్కువగా ఉండేలా పౌర సేవలు ఉంటాయని, ఎగుమతుల్లో పురోగతితో ప్రపంచ ప్రగతిలో భారత్ పాత్ర పెరిగిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జీవన సౌలభ్యమే లక్ష్యంగా ప్రభుత్వ సేవలు అందాలని, ఒకప్పుడు సెల్‌ఫోన్లు దిగుమతి చేసుకునే వాళ్లమని, ఇప్పుడు భారత్‌లోనే తయారు చేసుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. వైద్య విద్య కోసం లక్షలు ఖర్చుచేసి విదేశాలకు వెళ్తున్నారని, విద్య కోసం విదేశాలకు వెళ్లే దుస్థితిని తప్పిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్లు రాబోతున్నాయని తెలిపారు. చంద్రయాన్ ప్రయోగం యువతలో శాస్త్రీయ ఆసక్తిని పెంచిందని, ప్రపంచానికి సేంద్రీయ ఆహారం అందించే స్థాయికి మన రైతులు చేరాలని ప్రధాని ఆకాంక్షించారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మోదీ స్పష్టం చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే.. భయపడే పరిస్థితి తీసుకొస్తామన్నారు. ఇండియా 5ఉతోనే ఆగదని.. 6ఉపైనా అధ్యయనం కొనసాగుతోందని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా భారత్‌ను తయారుచేస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# అభివృద్ధిని పట్టాలెక్కిస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి..**

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమంగా నిలిచాం. రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించాం అని వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం నిర్దిష్ట నిర్ణయాలతో పాలన సాగించబోతున్నాం. నూతన ఆలోచనలతో 15 శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. దేవుడి దయ వల్ల సాగునీటి ప్రాజెక్టులకు జులైలోనే జలకళ వచ్చింది. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులన్నీ నిండాయి. సమర్థ నీటి నిర్వహణ ద్వారా అన్ని ప్రాంతాలకు సాగునీరందిస్తాం. రైతు ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. వంశధార, నాగావళి,



గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం మా ప్రభుత్వ విధానం. గత ప్రభుత్వ అసమర్థతతో దెబ్బతిన్న పోలవరాన్ని ముందుకు తీసుకెళ్తాం. యువతకు అవకాశాలు సృష్టిస్తే అద్భుతాలు సాధిస్తారు. అందుకే నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. దీంతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేలా చూస్తాం. గత ప్రభుత్వం నిర్మాణ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. గత ప్రభుత్వ ఇసుక దోపిడీపై సీఐడీ విచారణ జరిపిస్తాం. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఉచిత ఇసుకపై నిర్ణయం తీసుకున్నాం. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇసుకను ఆర్డర్ చేసుకునే వెసులుబాటు కల్పించాం. మరింత పకడ్బందీగా దీన్ని అమలు చేస్తాం. ప్రభుత్వ ఉద్యోగులంటే ప్రభుత్వంలో భాగస్వాములు. వాళ్లకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, సూపర్ సిక్స్‌తో 6 హామీలు ఇచ్చాం. రాష్ట్ర పరిస్థితిపై ఏడు అంశాల్లో శ్వేతపత్రాలు విడుదల చేశాం. పోలవరం, అమరావతి, రాజధాని, విద్యుత్ వంటి శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. సహజ వనరుల దోపిడీని బహిర్గతం చేస్తాం. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. నాటి అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయిస్తాం. అక్రమార్కులను శిక్షించి తీరుతాం అని చంద్రబాబు తెలిపారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఎప్పుడూ నమ్ముతామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. నాడు ఐదేళ్లలో సాగునీటి రంగంపై రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, యజ్ఞం మాదిరిగా పోలవరం ప్రాజెక్ట్ పనులు పరుగులు పెట్టించామన్నారు. 78వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా గురువారం విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించింని, బాధితులనే నిందితులను చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. నియంత పోకడలు, పరదాల పాలనతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారన్నారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు దోచుకున్నారని, గత ప్రభుత్వంలో ఇసుక అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామన్నారు. కొత్తగా 100 ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. అన్నదాత పథకం కింద ఏడాదికి రూ.20 వేలు అందజేస్తామన్నారు. తమ అనుభవం, ప్రజల సహకారంతో కొద్దికాలంలోనే నిలదొక్కుకున్నామన్నారు. దేశంలో ఎవరూ ఊహించని విధంగా సంస్కరణలతో 13.5 శాతం వృద్ధి రేటు రాష్ట్రం సాధించిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమంగా నిలిచిందని, రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపీ ఒప్పందాలు చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించామన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకున్నామని, దేశం గర్వించే రాజధానికి శంకుస్థాపన చేసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజల సహకారంతో 34 వేల ఎకరాల భూసేకరణ చేశామని, 2014-19 నాటి పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలు చేయడానికి నిర్ణయించామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వమే నేరుగా కాలేజీల ఖాతాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ జమచేస్తుందన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఫీజుల సమస్యలు ఉండవని అన్నారు. బోధనపై దృష్టిపెట్టడం కోసం టీచర్లపై.. అనవసర యాప్‌ల భారం తొలగించామని చెప్పారు. తమ ప్రభుత్వంలో రాజకీయ కక్ష సాధింపులకు తావులేదని, తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని ఆయన స్పష్టం చేశారు. అవినీతికి పాల్పడి. ప్రజల ఆస్తులను దోచుకున్న వారి నుంచి.. ఆ ఆస్తులు చట్టపరంగా తిరిగి రాబట్టి ప్రజలకు అందేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లుల బకాయిలు దశల వారీగా చెల్లింపులు చేస్తామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను అవినీతికి కేంద్రంగా మార్చుకున్న గత ప్రభుత్వం.. రేషన్ వ్యవస్థను సర్వనాశనం చేసిందని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలోని తెలుగువారంతా ఒకే రాష్ట్రంగా కలిసుండాలని కలలు కన్నామని, 1946లో విశాలాంధ్ర ఉద్యమం కోసం పోరాడామని, పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.కర్నూలు రాజధానిగా 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు జరిగిందని, 1956 నవంబర్ 1న ఏర్పడిన తొలి భాషా ప్రయుక్త రాష్ట్రం ఏపీ అని పేర్కొన్నారు. 2014లో రాష్ట్ర విభజనతో రెండు రాష్ట్రాలు ఏర్పడ్డాయని, విభజనతో ఏర్పడిన నవ్యాంధ్రకు రాజధాని లేని పరిస్థితుల్లో నాడు పాలన సాగించామని చెప్పారు.

## బంగ్లాదేశ్ హింసాత్మక ఘటనలు బాధాకరం

న్యూఢిల్లీ,ఆగస్ట్15(సూర్యవాస్తవం): బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చాలా బాధాకరమని, బంగ్లాలో శాంతి నెలకొల్పేందుకు కృషిచేస్తానని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. బంగ్లా అల్లర్లతో అల్పసంఖ్యాక వర్గాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వారికి ఏం కాదని భరోసా ఇస్తున్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బంగ్లాదేశ్‌లోని హిందువులు, మైనారిటీ భద్రతలపై 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనలో ఉన్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. స్వాతంత్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ అనతరం ఎర్రకోటపై జాతినుద్దేశించి ఆయన ప్రసంగించారు. భారత్ పొరుగు దేశాల్లో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని భారత్ కోరుకుంటుందని.. అక్కడ పరిస్థితులు త్వరలోనే సాధారణ స్థితికి వస్తాయని ఆశిస్తున్నామన్నారు. అలాగే అక్కడి హిందువులు, మైనారిటీలకు భద్రత కల్పించాలని.. మన పొరుగు దేశం సుఖశాంతుల బాటలో నడవాలని ఆకాంక్షిస్తున్నారు. మానవ జాతి సంక్షేమం కోసమే భారత్ ఆలోచిస్తుందన్న ఆయన.. భారత్ తన వికాస్ యాత్రలో రాబోయే రోజుల్లో బంగ్లాదేశ్‌కు అండగా ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా.. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. ప్రధానిగా షేక్ హసీనా రాజీనామా హింసాత్మక దాడులు మరింత ఎక్కువయ్యాయి. రాజీనామా అనంతరం ఆమె భారత్‌కు చేరుకున్నారు. హిందువులతో పాటు మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగాయి. ఆలయాలపై సైతం దాడులకు తెగబడుతూ దోచుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడి పరిస్థితులపై ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్లో హిందువుల సురక్షితపై



భారతీయులు ఆందోళనలో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఎప్పుడూ బంగ్లాదేశ్ పురోగతిని ఆశించే శ్రేయోభిలాషి. త్వరలోనే అక్కడి పరిస్థితులు సాధారణస్థితికి వస్తాయని ఆశిస్తున్నాను. అక్కడ ఉన్న మైనార్టీలు, హిందువుల సురక్షితను భారత్ కోరుకుంటోందని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఇకపోతే పలు రంగాల్లో మహిళలు నాయకత్వ బాధ్యతలు చేపడుతున్నారని ప్రధాని పేర్కొన్నారు. అయినా ఇటీవల కొన్ని పరిణామాలు తనను ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. మన తల్లులు, సోదరీమణులపై జరుగుతున్న దాడులపై ప్రజల్లో ఆందోళన ఉంది. దానిని నేను అర్థం చేసుకొంటాను. దీనిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పాటు సమాజం కూడా తీవ్రంగా పరిగణించాలి. మహిళలపై దాడుల కేసులను వేగంగా దర్యాప్తు చేయాలి. నిందితులకు కఠిన శిక్షలు విధించాలి. ఇది సమాజంలో నమ్మకాన్ని పెంచుతుందని వెల్లడించారు. మన విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉండాలని కోరుకోను. మధ్యతరగతి వర్గాలు పిల్లల విద్యపై ఇందుకోసం రూ.లక్షలు ఖర్చు పెడుతున్నాయి. మన యువత ఇక్కడే చదువుకొనేలా విద్యావ్యవస్థను అభివృద్ధి చేయాలి. విదేశీయులే ఇక్కడికి వచ్చి చదువుకొనేలా ఉండాలి. మనం బిహార్‌లో నలందా విశ్వవిద్యాలయాన్ని పునరుద్ధరించాం. కానీ, విద్యావ్యవస్థలో శతాబ్దాల నాటి నలందా స్ఫూర్తిని తిరిగి నిలబెట్టాలని అన్నారు. సుప్రీం కోర్టు యూనిఫామ్ సివిల్ కోడ్‌పై చర్చించి ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న సివిల్ కోడ్ మతపరమైంది. వివక్ష చూపుతుంది. విస్తృత స్థాయిలో దీనిపై చర్చ జరగాలి. సెక్యూలర్ సివిల్ కోడ్‌ను డిమాండ్ చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశంలో సమతౌల్యం దెబ్బతీయడానికి కొందరు ప్రతికూల ఆలోచనాధోరణి ఉన్నవారు యత్నిస్తున్నట్లు ప్రజలు అర్థం చేసుకోవాలి. వారసత్వం, కులతత్వం సమాజాన్ని దెబ్బతీస్తాయి. ఈ రాజకీయాలను మనం వదిలించుకోవాలని కూడా ప్రధాని కులగణనపై పరోక్షంగా హితవు పలికారు. వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో అదనంగా 75 వేల సీట్లు కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఎర్రకోట మీదుగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఇచ్చిన ఆయన ఈ ప్రకటన చేశారు. దేశవ్యాప్తంగా హెల్త్‌కేర్ రంగంలో సిబ్బంది కొరత ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సమస్య తీర్చాలని ప్రభుత్వం ముందుకి ఎన్నో డిమాండ్‌లు వచ్చాయి. ఈ క్రమంలోనే మోదీ చేసిన ప్రకటన కీలకంగా మారింది. అడ్మిషన్‌ల కోసం ఎంతో డబ్బు ఖర్చు చేసి సీట్ రాక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను ఉద్దేశించి ఈ ప్రకటన చేశారు మోదీ. ఇకపై ఈ ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అన్నారు. గత పదేళ్లలో దాదాపు లక్ష వరకూ మెడికల్ సీట్లు పెంచామని స్పష్టం చేశారు. అయినా..ఏటా కనీసం 25 వేల మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి అక్కడ మెడిసిన్ చదువు తున్నారని అన్నారు. ఈ సమస్య లేకుండా వచ్చే ఐదేళ్లలో మెడికల్ సీట్‌లు పెంచాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ 88శాతం మేర మెడికల్ కాలేజ్‌ల సంఖ్య పెరిగినట్టు ఆరోగ్యశాఖ వెల్లడించింది. 2014లో 387గా ఉన్న కాలేజీల సంఖ్య ఇప్పుడు 731కి పెరిగిందని స్పష్టం చేసింది. హాస్పిటల్స్ సంఖ్యనీ పెంచనున్నట్టు ఇప్పటికే మోదీ సర్కార్ ప్రకటించింది. అందుకోసం బ్జడెట్‌లో రూ.90 వేల కోట్ల నిధులు కేటాయించింది. ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారంతో మెడికల్ సీట్‌ల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అడ్మిషన్‌ల కోసం అడ్డదారులు తొక్కుతున్నారన్న వాదనలు వినిపించాయి. ఇదంతా సీట్ల సంఖ్య తక్కువగా ఉండడం వల్ల జరిగిందని వాదించిన వాళ్లూ ఉన్నారు. ఇప్పటికే ఈ కేసుని సీబీఐ విచారిస్తోంది. ఇకపై ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే...సీట్‌ల సంఖ్య పెంచడం సంగతి సరే మరి అక్కడ భద్రత సంగతేంటని ప్రశ్నిస్తున్నారు కొందరు నెటిజన్లు. కోల్‌కత్తాలో ట్రైనీ డాక్టర్ అత్యంత దారుణంగా అత్యాచారానికి గురై ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. రాజకీయంగానూ పెద్ద దుమారమే రేపింది. ముఖ్యంగా ఆమెపై అత్యాచారం జరిగిన తీరు అందరికీ తీవ్ర ఆగ్రహం కలిగిస్తోంది. అంత పాశవికంగా ప్రవర్తించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవా లంటూ దేశవ్యాప్తంగా డాక్టర్‌లు నినదిస్తున్నారు. మహిళా భద్రత సంగతేంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు మోదీ చేసిన ప్రకటనతో 'మెడికల్ సీట్‌లు పెంచడం కాదు. కాలేజీల్లో భద్రత పెంచండి' అని సోషల్ మీడియాలో కొందరు పోస్ట్‌లు పెడుతున్నారు. 'సీట్‌లు పెంచి ఏం లాభం..? ఇలాంటి దారుణాలు జరగాలనేనా' అని ఘాటుగా స్పందిస్తున్నారు. 'వైద్య విద్యను అంత ఖరీదు చేసేసి సీట్‌లు పెంచితే ఎవరికి ఉపయోగం' అని ఇంకొందరు వాదిస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎర్రకోట మీదుగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ప్రసంగంలో యునిఫామ్ సివిల్ కోడ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కోడ్‌ని తీసుకురావాల్సిన సమయం వచ్చిందని స్పష్టం చేశారు. దేశాన్ని విభజించే చట్టాలకు కాలం చెల్లిందని, అలాంటి వాటిని పక్కన పెట్టేయాల్సి అవసరముందని తేల్చి చెప్పారు. యూసిసి విషయంలో సుప్రీంకోర్టు కూడా సానుకూలంగా ఉందని, త్వరలోనే ఈ కలను సాకారం చేసుకుంటామని అన్నారు. దేశ ప్రజలంతా ముందుకు వచ్చి యునిఫామ్ సివిల్ కోడ్‌పై తమ అభిప్రాయాలు చెప్పాలని సూచించారు ప్రధాని మోదీ. సెక్యులర్ కోడ్‌ని తీసుకొస్తే తప్ప మతపరమైన వివక్ష పోదని అభిప్రాయపడ్డారు. 'యునిఫామ్ సివిల్ కోడ్‌పై సుప్రీంకోర్టు ఎన్నోసార్లు చర్చలు జరిపింది. దేశంలో మెజార్టీ ప్రజలు ఈ కోడ్‌కి మద్దతునిస్తున్నారు. అందుకే సుప్రీంకోర్టు కూడా సానుకూలంగానే స్పందించింది. ఇప్పుడున్న కోడ్ మతపరమైన వివక్షకు దారి తీస్తోంది. యునిఫామ్ సివిల్ కోడ్ తీసుకురావాలని రాజ్యాంగకర్తలూ కలలు కన్నారు. వాళ్ల కలల్ని నిజం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని అన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసివేసిందన్నారు. గుడివాడకు టీడీపీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. జగన్ దుర్మార్గపు ఆలోచనలు, అసమర్థత కారణంగా అన్న క్యాంటీన్లను రాష్ట్రంలో పునఃప్రారంభించాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసి పేద ప్రజల ఆకలి కష్టాలను తీర్చే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. గుడివాడలో అన్నక్యాంటీన్లను ప్రారంభించిన తర్వాత జరిగిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. గుడివాడలో మూడు అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేస్తున్నామన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నియోజకవర్గం గుడివాడని చంద్రబాబు గుర్తుచేశారు. ఎంతోమంది ఆకలి తీర్చిన అన్నపూర్ణగా డొక్కా సీతమ్మ పేర్గాంచారన్నారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమల వెళ్లిన ఎన్టీఆర్ అన్నదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చంద్రబాబు తెలిపారు. అరకొర సంపాదనతో జీవించే వారికి అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు పెట్టామని.. వీటికోసం రూ.130 కోట్లు ఖర్చుచేశామన్నారు. 4 కోట్ల 60 లక్షల మందికి భోజనం పెట్టామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పటి సీఎం జగన్ మూసివేశారని.. పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను మూసివేయొద్దని చెప్పినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఖర్చుచేసి పెట్టకపోయినా.. అన్నదానానికి ఎంతోమంది దాతలు ముందుకొస్తారని, అలాంటివారికి అవకాశం ఇచ్చి ప్రభుత్వంపై భారం పడకుండా క్యాంటీన్లను నిర్వహించాలని చెప్పినా వినలేదన్నారు. సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేస్తామన్నారు. అన్నక్యాంటీన్ల కోసం ఏడాదికి సుమారు రూ.200 కోట్లు ఖర్చు అవుతుందని.. పేదప్రజలకు అన్నం పెడితే పెత్తందారీ ఎలా అవుతారంటూ చంద్రబాబు ప్రశ్నించారు.అన్న క్యాంటీన్లలో ఒక మనిషికి రోజుకు 96 రూపాయిలు ఖర్చు అవుతుంది. ఆహారం తినే వ్యక్తి రూ.15 చెల్లిస్తే మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం లేదా దాతలు భరిస్తారని సీఎం చంద్రబాబు చెప్పారు. అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తామని చెప్పగానే ఎంతోమంది దాతలు ముందుకొస్తున్నారని తెలిపారు. అన్న క్యాంటీన్లు మళ్లీ పెడతామంటే శ్రీనివాస్ రాజు అనే వ్యక్తి కోటి రూపాయిల విరాళం ఇచ్చారన్నారు. తన భార్య నారా భువనేశ్వరి సైతం కోటి రూపాయిలు విరాళాన్ని అందజేశారన్నారు. మరింతమంది దాతలు ముందుకొచ్చి అన్న క్యాంటీన్లకు సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. ఎవరైనా ఇంట్లో పెళ్లి జరిగితే.. వివాహ ఖర్చు కొంత తగ్గించుకుని అన్న క్యాంటీన్లకు విరాళం అందించాలన్నారు. డిజిటల్ రూపంలోనూ విరాళాలు సేకరించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 2019లో టీడీపీ ప్రభుత్వం వరుసగా రెండోసారి గెలిచి ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో ముందుండేదన్నారు. విజయవాడ: గుడివాడ మునిసిపల్ పార్క్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'అన్నా క్యాంటీన్'ను ప్రారంభించారు. చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకొని 'అన్నా క్యాంటీన్'ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి దంపతులకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. అన్నాక్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం స్వయంగా ముఖ్యమంత్రి దంపతులు భోజనాన్ని వడ్డించారు. ఆపై చంద్రబాబు దంపతులు సైతం టోకెన్ తీసుకుని మరీ అక్కడే భోజనం చేశారు. భోజనం చేస్తున్న సమయంలో చంద్రబాబు ప్రజలతో కాసేపు ముచ్చటించారు. రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. ఈ అన్నా క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు రూ.5 లకే ఆహారాన్ని అందిస్తారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేయడం ఎలా అనిపిస్తుంది? అని పేద ప్రజల్ని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. రూ.5 లకే కడుపు నింపే అన్న క్యాంటీన్లు పునః ప్రారంభం మహోన్నత కార్యక్రమానికి నారా భువనేశ్వరి రూ. 1 కోటి విరాళం అందించారు. అందుకు సంబంధించిన చెక్‌ను మున్సిపల్ శాఖ మంత్రి పీ.నారాయణకు అందజేశారు. కోటి రూపాయల విరాళం అందించిన వారి పేరు మీద ఒక రోజు ఆహారం అందిస్తామని ఇంతకు ముందు మంత్రి నారాయణ పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌లోని పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తోంది. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని సైతం త్వరలోనే అమలు చేస్తామని నారాయణ తెలిపారు. కాగా ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించినట్లుగానే ఈ రోజు ప్రారంభమయ్యాయి.



## విజయవాడలో గవర్నర్ ఎట్ హోమ్

**మొదటిపేజీ తరువాయి..**

అబ్దుల్ నజీర్ ఇచ్చిన తేనీటి విందుకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులను లోకేశ్.. గవర్నర్‌కు పరిచయం చేయగా ఆయన కొద్దిసేపు వారితో ముచ్చటించారు.

## ట్రైనీ డాక్టర్‌ను క్రూరంగా హత్య చేశారు

**మొదటిపేజీ తరువాయి..**

వైద్యురాలిని చంపిన వ్యక్తిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలను సమాజం ఉపేక్షించకూడదని చెప్పారు. అక్కడ సాక్ష్యాలని కొందరు దుండుగులు తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. ప్రొటెస్ట్ చేసేవారిపై దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులని వెంటనే కఠినంగా శిక్షించాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు. మరోవైపు.. దేశ ప్రజలకు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు స్వాతంత్య దినోత్సవం సందర్భంగా గురువారం నాడు విజయవాడ ఏపీసీసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని షర్మిల ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎంతో మంది త్యాగాల ఫలితం మనకు సిద్ధించిన స్వాతంత్ర్యమని అన్నారు. మహనీయులకు అందరికీ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘన నివాళులు తెలుపుతున్నామని చెప్పారు. గత పదేళ్లుగా బీజేపీ ఈ దేశంలో అధికారంలో ఉందన్నారు. ఈ దేశానికి స్వాతంత్యం÷-ర తెచ్చింది, ప్రగతికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ అని షర్మిల పేర్కొన్నారు.

## పవన్ చేతుల మీదుగా ఉద్యోగులకు సేవా పురస్కారాలు

సేవా పురస్కారాలు పొందిన వీరిని సామర్లకోట ఎంపీడీవో శ్యాంసుందర్, ఈవో పి ఆర్ డి కర్రి హరికృష్ణ సత్య రెడ్డి, కార్యాలయం ఏ ఒ మంగ తాయారు, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, జెడ్పీటీసీ ఏలిశెట్టి అమృత తదితరులు అభినందించారు.

## తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు

**మొదటిపేజీ తరువాయి..**

అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విగ్రహాలకు అభిషేకం చేశారు. వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట , మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు. పవిత్రోత్సవాల కారణంగా ఆలయంలో తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.




## గతంలో కర్నాటకకు అక్రమంగా ఎర్రచందనం కాకినాడలో జాతీయ జెండా ఆవిష్కరించిన పవన్‌కళ్యాణ్

**మొదటిపేజీ తరువాయి..**

స్వీకరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా క్షీణించాయన్నారు. శాంతి భద్రతలు లేకపోతే రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ఎవరూ ముందుకు రారన్నారు. అందుకే శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించడాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఆడపిల్లలు, సగటు ప్రజల జోలికి ఎవరు వచ్చినా ఊరుకునేది లేదన్నారు. ఇదే విషయం కలెక్టర్, ఎస్పీల సదస్సులోనూ స్పష్టం చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా చిన్నాభిన్నం అయిపోయిందని విమర్శించారు. జల జీవన్ మిషన్ ప్రాజెక్టులకు పైపులు వేసి మంచి నీటి వసతి ఏర్పాటు చేయలేదన్నారు. ఞూష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉంటే గత ప్రభు త్వం ఋషికొండ ప్యాలెస్ లాంటి విలాస భవనాలను నిర్మించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.in

# సంపాదకీయం

## పాలకుల్లో చిత్తశుద్ధి లోపం.. ప్రజలకు శాపం !

దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారత స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మువన్నెల జెండా రెపరెపలాడింది. ఆకాశాన్ని ముద్దాడుతుందా అన్న రీతిలో త్రివర్ణ పతకాలు ఎగురవేశారు. ప్రజలంతా తమవంతుగా దేశభక్తిని చాటారు. నేతలు కూడా జెండాలు ఆవిష్కరించారు. ఊరూవాడా త్రివర్ణపతాకం ఎగిరింది. ప్రజలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొని ఐక్యతను చాటారు. మనమంతా ఒక్కటే అని చాటారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోంది... దినదిన ప్రవర్ధమానమవుతోంది... అని ప్రకటించుకోవడం కాదు..ప్రజలు ఏ మేరకు దానిని పొందగలుగుతున్నారన్నదే ముఖ్యం. ఇదే సందర్భంలో మనం మనదేశ పురోగతిపై మననం చేసు కోవాలి. నేతలంతా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏటా స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరుపు కుంటున్నా..గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్నా దేశం గురించి నేతలు ఆలోచిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్న చందంగా పరిస్థితి తాయరవుతోంది. ఇన్నేళ్లయినా సామాన్యుల బతుకులు బాగుపడడం లేదు. నాయకులు అభివృద్ధి చెందుతున్నారు. అధికారం అనుభవిస్తున్నారు. కానీ ప్రజల బతుకులు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. ఈ పరిస్థితి మారాలంటే నాయకుల్లో మార్పు రావాలి. వారి ఆలోచనా ధోరని మారాలి. తామంతా దేశ సేవకోసం అధికారం చేపడు తున్నామన్న ప్రతిజ్ఞ చేసుకోవాలి. ఎందుకంటే నెహ్రూ నుంచి నేటి వరకు మన స్వతంత్ర భారతావనిలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ఇప్పటికీ ఎదురవుతూనే ఉన్నాయి. ప్రధానంగా ఉగ్రవాదం, నిరుద్యోగం, మాదకద్రవ్యాల వాడకం పెచ్చుమీరాయి. ఉగ్రవాదులు విదేశీ గడ్డపై నుంచి సవాళ్లు విసురుతున్నారు. దేశ విభజనతో ప్రత్యేక దేశంగా ఏర్పడ్డ పాకిస్తాన్ తన కుత్సిత బుద్ధితే తన దేశంలో ఉగ్రవాద ఫ్యాక్టరీని పెట్టి సవాళ్లు విసరుతోంది. దీంతో ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. సరిహద్దుల రక్షణలో జవాన్లు అమరులవుతున్నారు. ఈ సవాళ్లను అధిగమించేలా ప్రజలను చైతన్యం చేసేలా పాలకులు సంకల్పం తీసుకోవాలి. ప్రధానంగా రాజకీయ అవినీతి ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా గుర్తించాలి. పాలకులు ప్రజాస్వామ్యాన్ని ప్రైవేట్ వ్యాపారంగా చూడరాదు. ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటిగా ఉందన్న కితాబులతో ఉప్పొంగిపోకుండా క్షేత్రస్థాయి పరిశీలనలతో ప్రజల సమస్యలను పరిష్కరించే సత్తా చూపాల్సిన బాధ్యత పాలకులదే. అప్పుడే మన మనుగడకు అర్థం ఉంటుంది. మన దేశంలో స్టార్టప్ కంపెనీలు మంచి విజయం సాధిస్తున్నా.. యూనికార్న్ కంపెనీల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా..ఉపాధి, ఉద్యోగ రంగాల్లో దారుణ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఇది దేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్యగా చూడాలి. మన ఆర్థిక వ్యవస్థ బలపడడానికి స్టార్టప్ కంపెనీలు దోహద పడుతున్నాయని చెప్పుకుంటున్నా..ఉద్యోగ కల్పన మాత్రం కానరావడం లేదు. మనం సాధిస్తున్న అభివృద్ధి ఖచ్చింతంగా పేదలకు చేరాలి. అప్పుడే మనం అభివృద్ధి సాధించినట్లు చెప్పుకోవాలి. దీర్ఘకాలంలో ఉపయోగపడేలా ఆర్థిక సంస్కరణలు చేపట్టాలి. విధాన నిర్ణయాలు అమలు చేయాలి. ఆర్థిక విజయం ప్రజల జీవితాలను సులభతరం చేసేలా ఉండాలి. దేశాన్ని,రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే నేతల్లో చిత్తశుద్ధి కావాలి. నాయకుల్లో పరివర్తన రావాలి. గంభీరమైన ఉపన్యాసాలు కాకుండా చిత్తశుద్ధితో పనిచేసే సంకల్పం కావాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చగలిగేలా పనిచేస్తామన్న సంకల్పం రావాలి. ఇడి కేసులంటే వేధింపులుగా చూపుతూ తమ డొల్లతనాన్ని చాటుకుంటున్నారు. విచారణలను రాజకీయ కక్షలుగా చూపుతున్నారు. నీతులు వల్లించే నేతలంతా అవినీతికి కొమ్ముకాస్తున్నారు. ఆకలి, దరిద్రం, మందుల కొరత, ఆహార ధాన్యాల ధరలు, ప్రజలను పట్టిపీడిస్తున్నా..పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా రాజకీయాలు నడుపుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని అసలైన శక్తిసామర్థ్యాలను గుర్తించడంలో ప్రపంచానికి భారత్ తోడ్పాటును అందించి సత్తా చాటుతున్న వేళ దేశంలో ఉన్న సమస్యలను గుర్తించాలి. అణగారిన వర్గాలు, పేదలు, అవసరాల్లో ఉన్నవారి పట్ల దయార్థ్ర హృదయంతో ముందుకు సాగాల్సి ఉంది. ఈ దేశ సంపద ఏ కొందరిదో కాకుండా..అందరిదీ అన్న సంకల్పం చాటాలి. ఆర్థిక సంస్కరణలతోపాటు వినూత్న ప్రజా సంక్షేమ పథకాలతో దేశం ముందడుగు వేస్తోందని చెప్పుకుంటున్న పాలకుల అవి ఏ మేరకు ప్రజలకు మేలు చేస్తున్నాయో విశ్లేషంచుకోవాల్సి ఉంది. సమున్నతంగా ఎదుగుతున్న నూతన భారత్‌ను ప్రపంచం కీర్తిస్తోంది. దీనిని కాదనలేం. కానీ ఇదే సందర్భంలో దేశాన్ని పట్టి పీడుస్తున్న అనేకానేక సమస్యలపై పోరాటంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. పేదరికం, నిరక్షరాస్యత తాండవిస్తున్నది. దేశ భద్రత, ప్రగతి, సౌభాగ్యం కోసం ప్రజలు సర్వశక్తులూ ధారపోస్తున్నారు. అయితే ప్రాంతీయ అసమానతలను తగ్గించడంతోపాటు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పాలకులు తీసుకుంటున్న చర్యలు అంతగా ప్రతిఫలించడం లేదు. పెరిగిన ధరలు సామాన్యులను, మధ్యతరగతి ప్రజలను సొంతింటి కలకు దూరం చేస్తోంది.మనం స్వేచ్ఛగా జీవించేందుకు ఎంతోమంది మహనీయులు ఎన్నో త్యాగాలు చేశారు. వారిని స్మరించుకోవాల్సిన సందర్భం ఇది. వారి త్యాగాలను కేవలం కొందరే అనుభవిం చడం అభివృద్ధి కాదు. ముఖ్యంగా మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నా..వారికి రక్షణ లేకుండా పోయింది. నిర్భయంగా వారు బజారులో తిరిగే పరిస్థితి లేదు. ఈ సమస్యలను ఆకళింపు చేసుకుని విధానాలు రూపొందించి చిత్తశుద్ధితో అమలు చేస్తూ పోతేనే మనం సమగ్రాభివృద్ధి సాధించగలం. మన భారత ప్రజాస్వామ్యం పరిఢవిల్లగలదు. అందుకు నేతలు గుండెలమీద చెయివేసుకుని ఆలోచన చేయాలి.

## - పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

చెన్నూరు కడప జిల్లా సూర్య వాస్తవం ఆగస్టు 15=

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని చెన్నూరు గ్రామపంచాయతీ అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న 25 మందిని ఘనంగా సన్మానించారు, గురువారం ఉదయం చెన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో చెన్నూరు సర్పంచ్. వెంకటసుబ్బయ్య( కళ్యాణ్) అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో 25 మంది పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ వెంకటసుబ్బయ్య. కార్యదర్శి రామ సుబ్బారెడ్డి ,ఈవోపిఆర్డి. సురేష్ బాబు, శాలువా పూలమాల లతో ఘనంగా సన్మానించి వారికి స్వీట్ బాక్స్ లు అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్నటువంటి పారిశుద్ధ్య పనులు ఎలా ఉంటాయో ప్రజలందరికీ తెలుసు అని, అలాంటిది వారు ఎక్కడ కూడా రాజీ పడకుండా మన గ్రామం బాగుండాలనే తపనతో రోజు వారు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయడమే కాకుండా, అక్కడ ఉన్న మురికి కాలువలను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు, అలాంటివారికి ఏమి చేసినా తక్కువేనని స్వాతంత్ర్య దినోత్సవం నాడు వారిని గౌరవించి వారిని సన్మానించుకోవడం ఎంతో సంతోషకరమని తెలిపారు, అంతేకాకుండా వారు గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు నిర్వహించడంలో కార్మికులు ఎంతో కృషి చేశారని వారు కొనియాడారు , ఈ కార్యక్రమంలో కార్యదర్శి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు. కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, వైసీపీ నాయకులు. ముదిరెడ్డి సుబ్బారెడ్డి, గుమ్మల్ల రామకృష్ణారెడ్డి, సాధిక్ అలీ, వారిష్, తదితరులు పాల్గొన్నారు,



# మహిళలను కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందాం..

### ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కలివెల రాజశేఖర్

మైదుకూరు సూర్య వాస్తవం

ఎందరో సమరయోధుల త్యాగ ఫలం.. నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం.. నేడు 78వ స్వాతంత్ర్యం సందర్భంగా బ్రహ్మంగారి మఠం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో పురివీధులలో భారీ ర్యాలీ నిర్వహించి ఐదు రోడ్ల కూడలి లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కలివెల రాజశేఖర్ మాట్లాడుతూభారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాల అవుతున్న రోజుకు పదుల సంఖ్యలో మహిళలపై దాడులు జరుగుతున్నాయి ఇంకెక్కడ స్వాతంత్ర్యం వచ్చినట్లు అని వారన్నారు. ఈ దేశం బాగుపడాలన్న ముందుగా మహిళలకి రక్షణ అనేది అవసరమని ఎన్నో చట్టాలు తీసుకొచ్చినప్పటికీ ఎన్నో శిక్షలు వేసినప్పటికీ అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. దేశానికి విశ్వవిద్యాలయాలు గుండెకాయ లాంటివి ఆ విశ్వవిద్యాలయాల్లోనే అత్యాచారాలు లైంగిక వేధింపులు ఇలాంటివి ఎన్నో జరుగుతున్న ఈ దేశాన్ని పరిపాలించే కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని వారన్నారు. ఇప్పటికైనా మహిళలపై జరుగుతున్న దారులను అరికట్టాలని, ఎప్పుడైతే మహిళలకు రక్షణ ఉంటుందో అప్పుడే ఈ దేశం బాగుపడుతుందని వారు అన్నారు. అనంతరం అమరవీరులు సుభాష్ చంద్రబోస్ గారికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఆ త్యాగధనులను స్మరించుకుంటూ పేదరిక నిర్మూలన, సమ సమాజ స్థాపన దిశగా ముందడుగు వేద్దామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మల్లె రమేష్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సోమిరెడ్డిపల్లె అరవింద్, దేవకుమార్ లు పాల్గొన్నారు.



# ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

మైదుకూరు సూర్య వాస్తవం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు అంబరాన్ని కాకాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ



రెడ్డి జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనంతరం తమ సందేశంలో ఎందరో వీరులు స్వాతంత్ర ఉద్యమంలో తమ ప్రాణ ధన నష్టాలను ఎదుర్కొని దేశానికి స్వాతంత్రం తీసుకోవడంలో కృషి చేశారని, ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామిగా అనేక సంస్థల యొక్క సీఈవోలు భారతీయులుగా ఉండటం తమ దేశ గర్వకారణం అని తమ విద్యార్థులు కూడా ఉన్నత స్థితిలో ఎదగాలని కోరారు. తదనంతరం హిస్టరీ అధ్యాపకులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర స్వాతంత్ర ఉద్యమంలో సైరా నరసింహారెడ్డి కడప కోటిరెడ్డి లాంటి ఎంతోమంది తెలుగు వారు చేసిన కృషిని కొనియాడారు. ఆంగ్ల అధ్యాపకులు రాధారామ్ మాట్లాడుతూ స్వాతంత్ర సంఘంలో అతివాదులు మితివాదులు ఎలా తమ ప్రాణ త్యాగాలను అర్పించారు ముఖ్యంగా గాంధీ మహాత్ముని యొక్క అడుగుజాడలలో నలిచిన భారతదేశం ప్రపంచ దేశాలలో గొప్పదని భరతమాత ఖ్యాతిని నలు దిశలా వ్యాపింపచేయాలని విద్యార్థులను కోరారు. తెలుగు అధ్యాపకురాలు శ్రీమతి అనురాధ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల ను స్మరించుకుంటూ జరిగే ఈనాటి దినోత్సవ వేడుకలలో కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ ర్యాంకులను సాధించడమే కాక క్రీడలలో కూడా మరింతగా కళాశాల పేరు ప్రఖ్యాతలు పెంపొందించాలని అభిలాషించారు. తదనంతరం కళాశాలలో నిర్వహించిన ముఖ్యంగా క్విజ్, పెయింట్ కాంపిటీషన్ క్రికెట్, కబాడీ, కోకో మ్యూజికల్ చైర్స్ వంటి అనేక క్రీడలలో పాల్గొన్నటువంటి విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.విద్యార్థులు సాంప్రదాయ దేశ స్వాతంత్ర సమరయోధులను పోలిన వేషధాలులను మరియు దేశభక్తి గేలాపనలతో కళాశాల మాను మ్రోగింది. కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న డివిజనల్ పిఆర్ఓ ప్రభాకర్

రాయచోటి, సూర్య వాస్తవం

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి , ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ,



జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ గారు చేతుల మీదుగా గురువారం పోలీస్ పేరేడ్ మైధానంలో విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డివిజనల్ పిఆర్ఓ వై. ప్రభాకర్ కు ఉత్తమ ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు మీడియాకు సమాచారం చేరవేస్తూ అధికారుల మన్ననలు పొందడంతో ఉత్తమ ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిందని డివిజనల్ పిఆర్ఓ తెలిపారు.

# సమర్ధ సేవలకు.. ప్రశంసా పత్రం.. !

### డాక్టర్ వెలగా జోషికి అభినందనల వెల్లువ

సూర్యవాస్తవం, ఎన్టీఆర్ జిల్లా,ప్రతినిధి:-

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ వెలగా జోషి కి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలువురి అభినందనలు దక్కాయి. విధి నిర్వహ ణలో భాగంగా ఆయన అందిస్తూ వస్తున్న ఉత్తమ సేవలకు గాను ప్రశంసలు దక్కాయి. ముఖ్యంగా 2024 సార్వత్రిక





ఎన్నికలు జిల్లాలో సజావుగా జరగటానికి నిర్మాణా త్మకమైన కృషిచేసి నందుకు.. గాను జోషిని ప్రత్యేకంగా అభి నందిస్తూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. సృజన ప్రశంస పత్రాన్ని.. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో వివిధ శాఖల్లో సేవలందించిన డాక్టర్ వెలగా జోషి.. అన్నీ వేళలా, అన్నీ సంద ర్భాల్లో సమర్ధ అధి కారిగా మన్నలను పొందారు. అధ్యాపకునిగా ప్రభుత్వ సర్వీసులో చేరిన ఆయన .. ఐచ్ఛికంగా పలు శాఖల్లో వివిధ హోదాల్లో సేవలందించి ఉన్నతస్థాయి అధికా రులనుంచి, ప్రభుత్వం నుంచి ప్రశంసలతో పాటు.. అరుదైన గౌరవాన్ని పొంది.. ఇటీ వల పదవీ విరమణ చేశారు. విద్యారంగంపై మక్కువ, మంచి పట్టున్న ఆయన సేవలు మరింత కాలం కొనసాగే విధ ముగా గత ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ యూనివర్సిటీ ఏపీ విభాగం ప్రత్యేక అధి కారిగా నియమితులై సేవలందిస్తున్నారు. ఓ వైపు ఓపెన్ వర్సిటీ చదువులను విద్యా ర్థులకు, అవస రార్ధులకు చేరవేస్తూనే .. గతంలో మాదిరిగానే వివిధ శాఖల ఉన్నతా ధికారుల ప్రోత్సాహంతో ప్రభుత్వ పథకాల అమలుకు.. తన వంతు కృషి చేస్తూ వస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల వంటి ప్రత్యేక సందర్భాల్లో కూడా జిల్లా ఉన్నతాధికారులకు చేదోడువాదోడుగా ఉంటూ .. లక్ష్య సాధనకు డాక్టర్ జోషీ తన వంతు పాత్ర పోషించి .. ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్నారు. గత జనరల్ ఎన్నికల్లో ఆయన అందించిన విశేష సహకారానికి గాను 78వ స్వాత్రంత్ర్య వేడుకల్లో అభినందనతో పాటు.. ప్రశంసా పత్రం లభించింది.. అలు పెరగని శ్రమ.. కఠో ర పరిశ్రమ, విధుల్లో అంకితభావం.. బాధ్యతల పట్ల జవాబుదారీతనం, ఉన్నతాధికారుల పట్ల అణుకవ.. మంచితనం, ఆయనకు ప్రభుత్వ సర్వీసులో అనేక , అవార్డులు, రివార్డులు దక్కేలా చేశాయి. ప్రభుత్వ పెద్దలు, మంత్రులు..బ్యూరోక్రసీ బాధ్యులతో తలలోని నాలికలా మెసిలే డాక్టర్ జోషి.. వీలైన సమయాల్లో వివిధ సందర్భాల్లో వారిని ప్రత్యేకంగా కలిసి.. ప్రపంచ మేధావుల తైలవర్ణ చిత్రపటాలను బహుకరిస్తూ తన ప్రత్యే కత చాటుకోవడమే కాక, సు సమాజ నిర్మాణానికి కార్యోన్ముఖులు కావా లనే స్ఫూర్తిని పెంపొం దిస్తుంటారు. ఆయన అందజేస్తూన్న ప్రపంచ మేధావుల చిత్రపటాలు అందరిచేత ప్రశంసలు పొందేలా చేస్తున్నాయి.. కాగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రాంతీయ కార్యాలయంలో డాక్టర్ వెలగా జోషీ గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ కార్యలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించి.. జెండాకు వందనం గావించారు. ఈ సంద ర్భంగా వెలగా జోషితో పాటు.. ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు జానయ్య, ఓపెన్ యూనివర్సిటీ ఎడి అజంత కుమార్, యూనివర్సిటీ సిబ్బంది, ఎస్ ఆర్ ఆర్ కాలేజీ పిడి యుగంధర్ తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు..



## ముున్సిపల్ కార్యాలయం నందు ఘనంగాస్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మైదుకూరు సూర్య వాస్తవం:

మైదుకూరు మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా స్వాతంత్ర




దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నందు స్వాతంత్రం తెచ్చినటువంటి స్వాతంత్ర సమరవీరులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించిన మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర చేత జెండా వందనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోమైదుకూరు మున్సిపల్ కమిషనర్ మైదుకూరు మున్సిపల్ కౌన్సిలర్స్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూజారి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

కొత్తకోట మండలంలోని బడికాయలపల్లెలో ఆలయ పూజారి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. ఘటనపై ఆస్పత్రి ఔట్ పోస్టు పోలీసుల కథనం మేరకు వివరాలు..



బి.కొత్తకోట మండలం, బడికాయలపల్లికి చెందిన ఆలయ పూజారి కృష్ణప్ప (56) కుటుంబ సమస్యల కారణంగా గురువారం మధ్యాహ్నంపురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి బాధితున్ని వెంటనే 108 వాహనంలో చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి అతనికి మెరుగైన వైద్యం అందించినా కోలుకోక పోవడంతో అతన్ని రుయాకు తరలించాలని డాక్టర్లు తెలిపారు. అనంతరం వారు కృష్ణప్పను తిరుపతికి తీసుకుని వెళ్ళకుండా స్థానికంగా ఉన్న ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

## బాలకృష్ణ సమక్షంలో భారీ చేరికలు..

**- మున్సిపల్ చైర్ పర్సన్ తో సహా తొమ్మిది మంది కౌన్సిలర్లు టిడిపిలోకి వలస**

శ్రీ సత్యసాయి జిల్లా (సూర్య వాస్తవం):

శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో వైసీపీ మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజతో పాటు 8 మంది కౌన్సిలర్లు టిడిపిలో చేరరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మూడుసార్లు హ్యాట్రిక్ కొట్టిన ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురాన్ని మరింత అభివృద్ధి చేస్తారనే నమ్మకంతోనే టిడిపిలో చేరామన్నరు.పార్టీలో చేరిన కౌన్సిలర్ల వివరాలు ఇలా ఉన్నాయి.... వార్డులకు సంబంధించి 07-నసీరా బాను, 08-గిరికుమార్, 13-సునీత, ,19-ఇంద్రజ,20-పరుశురాం, 23-ఆయూబ్,28-మల్లికార్జున, 32- షేక్ రేష్మ భాను,34-నాగమణి లు పార్టీలో చేరారు.




# శ్రీశైలంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

శ్రీశైలం,ఆగస్ట్15(సూర్యవాస్తవం):

శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతి పూజ జరిపిన తర్వాత ఈవో డి.పెద్దిరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎందరో దేశభక్తుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను మనం అనుభవిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను వివరించారు. గత ఏడాది కాలంలో దేవస్థానం సాధించిన ప్రగతిని తెలియజేశారు. శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందని ఈవో పెద్దిరాజు అన్నారు. భక్తుల రద్దీకి అనుణంగా ఆయా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆయా సౌకర్యాల కల్పనకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. క్షేత్రాభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. సిబ్బంది కూడా క్షేత్రాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కాగా, ఈ వేడుకల్లో భాగంగా నందికట్కూరుకు చెందిన సాయిలిక్షిత, లిక్షితా శ్రీ నృత్య కళాశాల వారు దేశభక్తి గీతాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు.

## పత్తికొండ మదరసాలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):
పత్తికొండ మండలంలోనీ మదరస లో ఈమాములు, మౌలానాల ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదరసా పిల్లలు పాల్గొన్నారు . అనంతరం ముస్లిం మత పెద్దలు స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడానికి మన



పెద్దలు చేసిన త్యాగాల గురించి పిల్లలకు వివరించారు. మౌలానా మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర దినోత్సవం రావడానికి ముస్లింస్ యొక్క పాత్రను వివరించారు. జెండాకు వందన సమర్పణం చేసి జాతీయ గీతం ఆలకించారు. ఇకముందు ప్రతి స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి మసీదులో అంగరంగవైభవంగా ప్రతి సంవత్సరం పండుగ వాతావరణంలా జరుపుకుంటామని తెలిపారు. హిందూ ముస్లిం ఐక్యత గురించి గొప్పగా పిల్లలకు వివరించారు. .

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అన్నమయ్య సూర్య వాస్తవం
అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మహోత్తర పుణ్యకార్యమని, రక్తదానం ప్రాణదానంతో సమానమని.. రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హాఫీజ్ సయ్యద్ ఫౌండేషన్



వారు స్థానిక ఉర్దూ పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....అన్ని దానాలకన్నా రక్తదానం ఎంతో మహోత్తరమైన పుణ్యకార్యం అన్నారు. రక్తదానం... ప్రాణ దానంతో సమానమని ఆపత్కర పరిస్థితులలో ఉన్న వారికి రక్తం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## పాశం ఎస్టేట్ నందు జాతీయ జెండాను ఎగురవేశారు

దువ్వూరు, సూర్య వాస్తవం :
జనసేనాని పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ప్రతి చోట ఎగరాలి జాతీయ జెండా'లో భాగంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మైదుకూరు నియోజక వర్గం జనసేన





నాయకులు పాశం లక్ష్మీ నరసయ్యఆధ్వర్యంలో మండల కేంద్రమైన దువ్వూరు గ్రామంలో పాశం ఎస్టేట్ నందు జాతీయ జెండాను ఎవరు వేసి జెండాకు కు గౌరవ వందనం స్వీకరించిన జనసేన నియోజకవర్గం నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య. ఈ సందర్భంగా లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ భారతదేశమునకు ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు పోరాడి స్వాతంత్రం తెచ్చారని వారందరిని గుర్తు చేసుకుంటూ స్వతంత్ర సమరయోధులని స్మరించుకుంటు జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో ముద్దం రమణ , శేఖర్, నాయుడు, సురేష్, గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ ఎల్ తరుణ్ ఇంద్ర శేఖర్ పాల్గొని జండా వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగానే ప్రస్తుతం స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో మనం జీవిస్తున్నామని, కావున వారి స్ఫూర్తితో దేశాన్ని ప్రగతి పదములో పయనింపచేయాలని అందుకు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విద్యనభ్యసించి, తమ బాధ్యతలు చక్కగా నిర్వహించి దేశాభివృద్ధికి తోడ్పడవలెనని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి కళాశాల డైరెక్టర్ సుబ్బారాయుడు అధ్యాపకులు అధ్యాపకేతల బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఊరూ వాడా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

### ప్రజలలో ఉప్పొంగిన జాతీయ అభిమానం

కుప్పం ఆగస్టు 15 సూర్య వాస్తవం
కుప్పం నియోజకవర్గం లోని నాలుగు మండలాలలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ



పతాకం రెపరెపలాడింది. ప్రజలు అధికారులు యువత తమ దేశభక్తిని ఈ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా చాటుకున్నారు. కుప్పం మున్సిపాలిటీలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. కుప్పం మండల జడ్పిటిసి ఏడిఎస్ శరవణ, ఎంపీపీ కుమారి అశ్విని, స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కుప్పం మండల పరిషత్ కార్యాలయంలో కుప్పం మున్సిపాలిటీ పరిధిలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి ఆయన చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. కుప్పం డివిజన్ డి.ఎస్.పి బి పార్థసారథి, అర్బన్, రూరల్ సీఐలు జీటి నాయుడు,మల్లేష్ యాదవ్ లు, ఎస్ఐ ప్రవీణ్, స్థానిక డిఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి అభివందనం చేశారు. కుప్పం ఎంఈఓ మహబూబ్ బాషా మండల విద్యాశాఖ



కార్యాలయంలో జాతీయ జెండాను ఎగిరేసి అభివందనం చేశారు. శాంతిపురం మండల కేంద్రంలో ఎంపీపీ కే.వసుందర కోదండరెడ్డి అధ్యక్షతన జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు, ఎంపీడీవో మైథిలి, తహసిల్దారు జి. శివయ్య, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ్ నాయుడు, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు చలపతి, అధికారులు ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం గ్రీటా మండల వైద్యాధికారి వంశీకృష్ణ, మండల పరిషత్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. రాళ్ళబుదుగురు పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఐ. నరేష్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఆయన తమ పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అంతేకాకుండా కుప్పం నియోజకవర్గ పరిధిలోని అన్ని పంచాయతీల్లో ఆయా సర్పంచులు, ఇటీవల నూతనంగా ఎన్నికైన స్కూల్ ఎడ్యుకేషన్ కమిటీ అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు, జాతీయ పథకాన్ని ఎగురవేసి అభివందనం చేశారు.

## 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు. ఘనంగా నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం..



కడప సూర్య వాస్తవం ప్రతినిధి
కడప స్థానిక బీసీ సంక్షేమ సంఘ కార్యాలయం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుజాతీయ జెండా ఏగురవేయుటతో ఘనంగా జరిగాయి,, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ రోజు మనం అనుభవిస్తున్న ఈ శ్వేచ్ఛా, స్వాతంత్రాల వెనుక ఎందరో మహానుభావుల కృషి పట్టుదల తో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి,మహాత్మాగాంధీ గాంధీ నాయకత్వంలో అహింసా మార్గంలో బ్రిటీష్ వారితో పోరాడి మనకు స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టారు.కాబట్టి పెద్దలు సంపాదించి పెట్టిన ఈ స్వతంత్ర ఫలాలను మనం సఫలీకృతం అయ్యేలా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తయారు కావాలని, స్వాతంత్ర ఫలాలను అట్టడుగు వర్గాలైన ఎస్ సి, ఎస్ టీ, బీసీ లకు చేరేవిదంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని బీసీ నాయకులు కోరడమైనది...కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్య నాయకులు అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకాని త్రివిక్రమ్ యాదవ్, గౌరవాధ్యక్షులు పి. గురుస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నటరాజ్, ఉపాధ్యక్షులు కళ్యా సుధాకర్, ఎస్ శ్రీనివాసులు, పస్తం అంజి మునిరత్నం గౌడ్, ఆర్ల గంగయ్య, బాబయ్య, రామచంద్రయ్య, జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ పెద్ద రంగయ్య, ఆఫీస్ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, రానా ప్రతాప్, మల్లికార్జున, నగర కమిటీ ఉపాధ్యక్షులు టీ.మల్లికార్జున్ యాదవ్, టీ. శ్రీనివాసులు ముదిరాజ్, ఎం. ఓబయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### - సీఐ పురుషోత్తం రాజు

చెన్నూరు కడప జిల్లా సూర్య వాస్తవం ఆగస్టు 15 :
మండలంలో ఎవరైనా ఎంతటి వ్యక్తులైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ పురుషోత్తం రాజు అన్నారు, గురువారం ఆయన చెన్నూర్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెన్నూరు మండలం పాడి పంటలకు, మతసామరస్యాలకు ప్రశాంతతకు ఎంతో పేరు పొందిందనదని ఇలాంటి మండలంలో ఎవరైనా అసాంఘిక శక్తులు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు, గుట్కా, గంజాయి, మట్కా, సారాయి, క్రికెట్ బెట్టింగ్ ఇసుక వంటి వాటికి పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన



తెలియజేశారు, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి తగిన చర్యలు చేపడతామని, దీనికి సంబంధించి వాహనదారులు కూడా రోడ్డు నిబంధనలు పాటించాలని ఆయన తెలియజేశారు..

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కడప సూర్య వాస్తవం ప్రతినిధి
గుంటూరు జిల్లా
మంగళగిరి లో ఆంధ్రప్రదేశ్ ఖురేషి కమిటీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను



ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఖురేషి కమిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కడప మాజీ డిప్యూటీ మేయర్ బి, అరిఫుల్లా పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం విజయవాడలోని మౌలానా ఆజాద్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా కడప మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా పాల్గొన్నారు. అనంతరం ఎస్ఎంసి చైర్మన్ రిజ్వాన్ బేగం చేతుల మీదుగా త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కడప మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను ప్రాణత్యాగం చేసి భారతమాతకు స్వేచ్ఛను తీసుకొనివచ్చారన్నారు. మనం పీల్చే స్వేచ్ఛ వాయువు వెనకాల ఎంతోమంది ఈ ప్రాణదానం ఉందన్నారు. మన భారత దేశ స్వాతంత్ర దినోత్సవాన్ని చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో




లిఖించారన్నారు. ప్రతి ఏడాది ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకున్న ప్రతిసారి ఆ త్యాగధనులను అందరం ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న ప్రతిసారి గొప్ప ప్రజాస్వామ్య దేశంలో పుట్టినందుకు గర్వంగా తలెత్తుకోవాలన్నారు. మనమందరం కులం,మతం, బాషా,ప్రాంతాలవారీగా కాకుండా భారత పౌరులుగా గుర్తింపు పొందాలని, ప్రదేశంలో పుట్టిన ప్రతిఒక్క సారి సమాన అవకాశాలు సమాన హక్కులు ఉంటాయన్నారు. మన దేశం అన్ని రంగాలలో గొప్ప ప్రగతిని సాధించాలని ఆరిఫుల్లా ప్రజలకు పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో 53 డివిజన్ కార్పొరేటర్ మహాదేవ అప్పాజీ, స్కూల్ %జుశ ఎవీ% నాగలింగేశ్వర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## నారాయణ స్థానిక జడ్పీ హైస్కూల్ లో జండావందనం

నందలూరు ఆగస్టు 15, (సూర్య వాస్తవం)
నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు జంబుసూరి నారాయణ స్థానిక జడ్పీ



హైస్కూల్ నందు జండా ఎగరవేయడం జరిగింది ఈ మేరకు జంబు సూర్యనారాయణ మాట్లాడుతూ ఇదే పాఠశాల యందు చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత శిఖరాలకు వెళ్లారని అదేవిధంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసిమెలిసి ఐకమత్యంగా కులమత బేధాలు లేకుండా ఎంతో ఆనంద జీవితాన్ని గడపవలెనని ఆయన విద్యార్థులకు తెలియజేసియున్నారు తదుపరి జండా వందనం అయిన పిదప విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచి క్రీడల్లో విజయం సాధించిన వారికి ప్రోత్సాహ బహుమతులు అందజేసినారు పదవ తరగతిలో విద్యార్థులకు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని స్థానిక ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చినారు అదే విధంగా మండల స్థాయిలో ప్రథమ స్థానంలో వచ్చిన విద్యార్థులకు తగిన ప్రోత్సాహ బహుమతులు అందచేస్తానని వాళ్లకు భరోసా కల్పించి ప్రథమ స్థానంలో నాగిరెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్ జిల్లా స్థానంలో ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నందు హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు జయదేవ్ గారు స్థానిక కూటమి నాయకులు సెక్రటరీ శ్రీనివాసులు గారు సయ్యద్ అమీర్ గారు తదితరులు పాల్గొనడం జరిగింది




మంత్రి ఫరూక్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న కడప జిల్లా ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి మరి అలాగే సీనియర్ అసిస్టెంట్ గాంధీ కుమార్

## రోగులకు చక్కటి వైద్య సేవలు: ఎమ్మెల్యే అరవ శ్రీధర్

అన్నమయ్య జిల్లా ( రైల్వే కోడూరు సూర్య వాస్తవం)
రైల్వే కోడూరు నియోజకవర్గంలోని నిరుపేదలకు ఖరీదైన వైద్యాన్ని అందించేందుకు రైల్వే కోడూరు పట్టణంలో కోట్లాది రూపాయలను వెచ్చించి ప్రజా ఆరోగ్య వైద్యశాలను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి లు అన్నారు. గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని ప్రజా వైద్యశాలను వారు లాంచనంగా ప్రారంభించి అన్ని వసతులను పరిశీలించి పేదలకు చక్కటి వైద్యాన్ని అందించాలని వారు కోరారు. ముఖ్యంగా ఉమ్మడి ప్రభుత్వ హయాంలో పేదలందరికీ చక్కటి వైద్యాన్ని అందించేందుకు చక్కటి వైద్యశాల నిర్మించామని అన్నారు. అదేవిధంగా వైద్యులు కూడా చక్కగా పనిచేసే నిరుపేదలకు వైద్య సేవలను అందించాలని వారు సూచించారు. గతంలో ఇక్కడ ఉన్న ప్రభుత్వ వైద్యశాల అతి చిన్నదిగా ఉన్నదని



ప్రస్తుతం 50 పడకల ఆసుపత్రి గా నిర్మించారని చక్కటి వైద్యంతో పాటు మెరుగైన పరికరాలతో ఏర్పాటు చేశామని అన్నారు. రానున్న వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పేదవారు వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి వస్తారని వారందరినీ చక్కటి వైద్యంతో వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి ప్రజలకు మంచి పేరు తేవాలని వారు అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్యులు బ్రహ్మకుమారి, గడికోట సుబ్బరాయుడు, కొమ్మ శివ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్ రాజు, నవీన్, హేమరాజు, ఎన్ఎస్ఆర్, తుమ్మెద తిరుపాల్, కొప్పరపు అరవింద్, పఠాన్ మౌలాతో పాటు టిడిపికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర వీరుల కష్ట ఫలితమే విముక్తి,

అన్నమయ్య జిల్లా (రైల్వే కోడూరు సూర్య వాస్తవం)
భారతదేశంలో స్వాతంత్ర వీరుల పోరాట ఫలితమే, బానిసత్వం నుండి విముక్తి కలగడానికి 78 సంవత్సరాలు పూర్తయిందని రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ముక్కారూపానంద రెడ్డి లు అన్నారు. గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మండలంలోని పలు శాఖ అధికారుల సమక్షంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. అనంతరం ఆనాటి స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే ఈనాడు భారతదేశం స్వేచ్ఛ స్వాతంత్రాన్ని కలిగి ఉన్నదని అన్నారు. ప్రస్తుత భావి భారత పౌరులు అందరూ ఆనాటి స్వాతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర, మణి , పి సి ఎన్ బ్రదర్స్, కట్టా గుండయ్య నాయుడు, కొండేటి వెంకటరమణ, కొక్కంటి శివ, ఎంపీడీవో జాషువా, వ్యవసాయ అధికారి సుధాకర్, సిడిపిఓ సౌభాగ్యమ్మ, వెలుగు రవి, మల్లికార్జున, ఏపీఓ ఉమా, ఎంఈఓ సుందర బాబు, ఈ ఓ ప్రసాద్, సర్పంచులు శివయ్య దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఆనాల చెంగల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## అమడగూరు వద్ద రోడ్డు ప్రమాదం
### స్కూటరిస్టు దుర్మరణం

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
కదిరి ఆర్టీసీ డిపో బస్సు రోడ్డు ప్రమాదానికి గురైంది. కదిరి నుంచి తనకల్లు, అమడగూరు మీదుగా కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి వెళ్లే పల్లె వెలుగు



బస్సు అమడగూరు వద్ద ప్రమాదానికి గురైంది.స్కూటర్, బస్సు పరస్పరం ఢీకొనడంతో స్కూటరిస్టు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్కూటరిస్టు కదిరిలోని నల్లగుట్టవీధికి చెందిన షేక్మహబూబ్ బాషా కుమారుడు షేక్ అల్లబకష్ గా గుర్తించారు. కదిరి ఎస్.ఎస్.బీ.ఎన్. డిగ్రీ కళాశాల విద్యార్థి.

## నార్పలలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నార్పల సూర్య వాస్తవం:( అనంతపురం జిల్లా )
నార్పల మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజాప్రతినిధులు అధికారులు ఘనంగా నిర్వహించారు.గురువారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నాగేశ్వరరావు జెండా ఎగురవేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుప్రియ, నార్పల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అరుణకుమారి, నార్పల గ్రంథాలయంలో గ్రంధాల అధికారిని జీవన,



పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజశేఖర్ రెడ్డి, త్రివర్ణ పతాకాన్ని ఎగరేసి గౌరవ వందనం చేశారు.నార్పల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ భారతి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అదేవిధంగా ఉయ్యాలకుంట అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి కార్యకర్త శ్రీదేవి జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరందరూ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు శ్రమించి ప్రాణ త్యాగాలు చేసి మహనీయులు సాధించిన స్వాతంత్ర ఫలాలను సక్రమంగా సకల జనులకు అందుకునేలా చేసుకోవాలన్నారు .దేశం పట్ల అంకితభావంతో కృషి చేయాలి అన్నారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగరత్నమ్మ, ఎంపీడీవో దివాకర్, ఈ వార్డ్ శైలజ రాణి,మండల విద్యాధికారులు నారపరెడ్డి, కృష్ణయ్య, ప్రధాన ఉపాధ్యాయులు నాగేష్, రవికుమార్ ,గణేష్, మేజర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ అశ్వర్థమ నాయుడు, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతపురం రేంజ్ డి.ఐ.జి
### అనంతపురం రేంజ్ కార్యాలయంలో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):



అనంతపురం రేంజ్ కార్యాలయంలో డి.ఐ.జి డాక్టర్ షిమోసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రేంజ్ పరిధిలోని ప్రజలకు, పోలీసులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం నాడు 78 వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు పురస్కరించుకుని అనంతపురం రేంజ్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దేశ స్వాతంత్ర్య సముపార్జనలో త్యాగం చేసిన అమరులను ఈసందర్భంగా డి.ఐ.జి గుర్తు చేసుకుంటూ ప్రసంగించారు. త్యాగధనుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పలువురు సి.ఐ లు, ఏ.ఆర్ అధికారులు, డి.ఐ.జి రేంజ్ మరియు క్యాంపు కార్యాలయాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రశాంతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

అనంతపురం (సూర్య వాస్తవం):
ప్రశాంతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవం







సందర్భంగా జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులకు ఎస్సే రైటింగ్ కంపీటీషన్ నిర్వహించి విజేతలకు జమాత్ తరుపున బహుమతిగా మెమొంటోస్ ను, దివ్య ఖుర్ఆన్ ను బహూకరించారు.ఈ కార్యక్రమం లో జమాఅతే ఇస్లామీ హింద్ సిటీ ప్రెసిడెంట్ నవాజ్ అహ్మద్ , జమాత్ సభ్యులు హాజీపీర,ఉమర్,హసేన్,ఫిరోజ్ , చంద్రయాన్ ట్రస్ట్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## త్యాగమూర్తుల స్ఫూర్తితో విధుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం
### -జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
దేశం కోసం పాటుపడిన త్యాగధనుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమై ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పిలుపునిచ్చారు. 78 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఆయన గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్రిటీష్ దాస్యశృంఖలాల నుంచీ భారతావని స్వేచ్ఛావాయువులు పీల్చినప్పటి నుండీ నేటి వరకు ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూసేలా అన్ని రంగాల్లో ఎదగడం జాతి యావత్తు గర్వించదగ్గ విషయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం సాధించిన ఘనత మనకే దక్కుతుందన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులను గుర్తు చేసుకుని... వారి ఆశయాలను ఆదర్శంగా చేసుకుని విధుల్లో నిర్వహిద్దామన్నారు. దేశభక్తి భావాన్ని చాటుతూ భావితరాలు ఆ దిశగా నడిచేలా సమిష్టి కృషి చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఏ.ఆర్ డీఎస్పీ జి.మునిరాజ, సి.ఐ లు ధరణీకిశోర్, ఇందిర, ఆర్ ఐ రాముడు, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ శంకర్, జిల్లా పోలీసు కార్యాలయం వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




### జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు స్వాతంత్ర్య దినోత్సవ



వేడుకలు జరిగాయి. జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 78 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణాలు త్యాగం చేశారని తెలిపారు. త్యాగధనుల ఆశయాలు కొనసాగిద్దామన్నారు. దేశ భక్తి, జాతీయ సమైక్యత కోసం అహర్నిశలు పాటు పడదామన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, స్పెషల్ బ్రాంచి సి.ఐ ధరణీకిశోర్, ఆర్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్ మరియు జిల్లా స్పెషల్ బ్రాంచి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డ్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

హిందూపురం టౌన్ ఆగస్టు 15. (సూర్య వాస్తవం)
హిందూపూర్ మున్సిపల్ పరిధిలోని ముక్కిడి పేటలో (7వ వార్డ్) 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్రబాబు హాజరై మువెన్నెల జెండా ఆవిష్కరించారు.
ముస్లిం మైనార్టీ యువకుల ఆనందోత్సవాల నడుమ నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి. జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర బాబు మాట్లాడుతూ దేశ స్వతంత్ర కోసం కుల మతాలకు అతీతంగా ఎంతోమంది సమరయోధులు పోరాటాలు చేశారని వారి పోరాటాల ఫలితంగా దేశానికి స్వతంత్రం రావడం జరిగిందన్నారు.ఆనాటి స్వాతంత్ర సమరయోధులు ఆశయానికి అనుగుణంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అడుగులు వేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గం పట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రజాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమం అనంతరం పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్. కౌన్సిలర్ డి ఈ రమేష్. టిడిపి రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి ఆర్ఎంఎస్ షఫీ ఉల్లా. నాయకులు నర్సోజి. అమర్నాథ్. నెట్టెప్ప. బాచి ఇస్తియాక్ అబూబకర్. సనావుల్లా. అల్లా బకాస్ జంషీర్ జుబేద్ ఆసిఫ్,వలి,వేణు తదితరులు పాల్గొన్నారు

## కల్లూరులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

లేపాక్షి రూరల్ ఆగస్టు 15. (సూర్య వాస్తవం)
లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలో గల ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల లో గురువారం78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విడివిడిగా జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులు.ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ సభ్యులు గ్రామస్తులు సమక్షంలో స్వర్గీయ మహాత్మా గాంధీ. జవహర్ లాల్ నెహ్రూ.అంబేద్కర్.కల్లూరు సుబ్బారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం విద్యార్థుల ఆనందోత్సవాల నడుమ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి.
ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ అవశ్యకతను వక్తలు వివరించారు.పర్యావరణ పరిరక్షించాలని ఉద్దేశంతో స్వాతంత్ర దినోత్సవాన్ని స్మరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ కల్లూరు సుబ్బారావు మనవడు ఆదినారాయణ రావు హాజరై విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు అందించారు.



నాటి బ్రిటిష్ పరిపాలనలో భారతదేశం బానిసస కెళ్లలో ఉండేదని దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది త్యాగమూర్తులు వివిధ రకాల పోరాటాలు చేశారని వారి పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం రావడం జరిగిందని కల్లూరు నారాయణ రావు మనవడు ఆదినారాయణ రావు పేర్కొన్నారు..భారతదేశ స్వతంత్రం కోసం పోరాటాలు చేసిన సమర యోధుల్లో కల్లూరు సుబ్బారావు కూడా ఒకరిని స్వాతంత్ర పోరాటంలో అలుపెరుగని పోరాట యోధుడిగా కల్లూరు సుబ్బారావు గుర్తింపు పొందాడని తెలిపారు. కల్లూరు సుబ్బారావు ఓ పల్లెటూరులో సాధారణ కుటుంబంలో పుట్టి పెరిగి దేశ స్వతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిస్వాతంత్రం సాధించడం జరిగిందన్నారు. తద్వారా దేశ రాజకీయాల్లో కీలకపాత్ర వహించారని ఆయన గుర్తు చేశారు. కల్లూరు సుబ్బారావు ఆశయానికి అనుగుణంగా ముందుకు సాగితే గ్రామ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని ఆదినారాయణ రావు తెలిపారు. కార్యక్రమానికి ముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు జాతీయ నాయకుల చిత్రపటాలుచేత భూ ని జాతీయ గీతాలు ఆలపిస్తూ హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు.విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు అందించి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వసుంధర.పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్. మహమ్మద్ రఫీక్.పాఠశాలల కమిటీ చైర్మన్ లు విజయ భాస్కర్ సురేష్ బాబు.మాజీ జెడ్పిటిసి ఎస్టీ రామాంజనమ్మ పాఠశాలల వైస్ చైర్మన్ లు నందిని,చెన్నమ్మ, గ్రామస్తులు వి కదిరప్ప. చెన్నప్ప నరసింహమూర్తి ఎం నరసింహప్ప నంజుండ దాలప్ప మగ్గం మూర్తి, రిక్షా నరసింహప్ప ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పురంలో వైసీపీకి బిగ్ షాక్
### చైర్మన్ తో పాటు 8మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరిక
### అందరితో కలిసి అభివృద్ధి చేస్తాం బాలకృష్ణ

హిందూపురం ఆగస్టు 15 సూర్య వాస్తవం
సినీనటుడు, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రాతినిత్యం వహిస్తున్న



హిందూపురం నియోజకవర్గంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. గురువారం వైసీపీకి చెందిన హిందూపురం మునిసిపల్ చైర్పర్సన్ ఇంద్రజతోపాటు ఎనిమిది మంది కౌన్సిలర్లు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో టీడీపీలో చేరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వైసీపీకి చెందిన పలువురు కౌన్సిలర్లు పార్టీ వీడటానికి సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో గురువారం ఆయన నియోజకవర్గ పర్యటనకు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో చైర్పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు మల్లికార్జున, సునీత, ఆయూబ్, నసీరబాను, రేష్మాబాను, గిరీష్ కుమార్, పరుశురాం, నాగమణిలు వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ బాలకృష్ణ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశారని మరోసారి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతో వైసీపీ వీడి టీడీపీలో చేరామన్నారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి బాలకృష్ణ ఆహ్వానించారు. హిందూపురం మునిసిపాలిటీలో 30మంది వైసీపీ కౌన్సిలర్లు ఉండగా ఆరు మంది మాత్రమే టీడీపీకి చెందినవారు గెలుపొందారు. అయితే సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇద్దరు వైసీపీ, ఎంఐఎం పార్టీకి చెందిన కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. ఇక బీజేపీ కౌన్సిలర్తో కలిసి పది మందయ్యారు. గురువారం చైర్పర్సన్తో కలిసి సంఖ్య 19మందికి చేరింది. టీడీపీ చైర్మన్ కావడానికి మరో కౌన్సిలర్ అవసరం. అయితే ఎమ్మెల్యే, ఎంపీ ఓటు కలుపుకుంటే 21కి చేరుతుంది. దీంతో చైర్మన్ టీడీపీ వశం కానుంది. అయితే సిద్ధంగా ఉన్నారు. ఏది ఏమైనా హిం దూపురం నియోజకవర్గంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలిందని ఆపార్టీవారే చెప్పుకుంటున్నారు.



## ఉత్తమ సేవకు ప్రశంసలు
### – మంత్రి కేశవ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సిఐ ఇస్మాయిల్

అనంతపురం (సూర్య వాస్తవం):
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఐ ఇస్మాయిల్ ఉత్తమ పోలీస్ గా ప్రశంసా పత్రం పొందారు. ఈ సందర్భంగా గురువారం నాడు పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదగా ఆయన ఉత్తమ పోలీసు అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సీఐ ఇస్మాయిల్ పలువురు అధికారులు, బంధువులు, స్నేహితులు అభినందించారు



## మదనపల్లె టూ టౌన్ సిఐ గా రామచంద్ర

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :



మదనపల్లె రెండో పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా కె.రామచంద్ర గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ సీఐల బదిలీలు నియామక ఉత్తర్వులను ఇటీవల జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మదనపల్లె రెండో పట్టణ సీఐగా పనిచేసిన యువరాజు బదిలీపై రాయచోటి పోలీస్ హెడ్ క్వార్టర్స్కు వెళ్లారు. ఆయన స్థానంలో సీఐ గా రామచంద్ర నియమితులై బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా వచ్చి తనను సంప్రదించాలని తెలిపారు

## లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన మంత్రి కేశవ్

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
అనంతపురంలోని అంబేద్కర్ భవనం వెనుక ఉన్న ప్రైవేటు హాస్పిటల్ ప్రారంభానికి వచ్చిన మంత్రి పయ్యావుల కేశవ్ లిఫ్ట్ లో ఇరుక్కుపోయారు. హాస్పిటల్ ప్రారంభించిన అనంతరం హాస్పిటల్ పై భాగానికి లిఫ్టులో వెళ్తున్నప్పుడు లిఫ్ట్ మధ్యలోనే ఆగి పోయింది.ఊపిరి ఆడక మంత్రి ఇబ్బంది పడ్డారు. వెంటనే ఆస్పత్రి సిబ్బంది తలుపులు తీయగా మధ్యలో నుంచి దూరి హమ్మయ్యా.. అంటూ బయటికి వచ్చారు. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.





## ఉత్తమ సేవకు ఉత్తమ పతకం
### – మంత్రి కేశవ్ చేతుల మీదుగా పతకం అందుకున్న సిఐ జాకీర్ హుస్సేన్

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఐ జాకీర్ హుస్సేన్ ఉత్తమ పోలీస్ గా పతకం పొందారు. ఈ సందర్భంగా గురువారం నాడు పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదగా ఆయన ఉత్తమ పోలీసు అధికారిగా పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా సీఐ జాకీర్ కు పలువురు అధికారులు, బంధువులు, స్నేహితులు అభినందించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ పలు నేరాలను అదుపు చేయడంతో పాటు రక్షణక్రియాత్మక రంగాలలో వారు సాధించిన ప్రతిభ ఆధారంగా పలువురు పోలీసు అధికారులకు ఎంపిక చేసి ప్రశంస పత్రాన్ని అందచేశారు.



## స్వాతంత్ర్య త్యాగధనుల త్యాగాలను మరవకూడదు
### .ఉపసర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు

నార్పల సూర్య వాస్తవం: ( అనంతపురం జిల్లా)
దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలో కృషిచేసి ప్రాణాలర్పించిన



త్యాగదనుల త్యాగాలను భారతజాతి ఎప్పటికీ గుర్తుంచుకోవాలని బొందలవాడ గ్రామ ఉప సర్పంచ్ ఆలం వెంకట నరసా నాయుడు తెలిపారు.గురువారం నార్పల మండలం బొందలవాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వైస్ సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు.



జాతీయ పతాకానికి వందనంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను ఎప్పటికీ మరవకూడదని వారు చేసిన త్యాగాన్ని కొనియాడారు.ప్రాథమిక పాఠశాలలో వ్యాసరచన పోటీలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు వైస్ సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు బహుమతులు అందజేశారు.అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు నారాయణస్వామి, బయన్న, బాబు, సచివాలయ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ సబ్ జైల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ..

పత్తికొండ (సూర్య వాస్తవం):
స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం నాడు పత్తికొండలోని సబ్ జైల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెంట్ చంద్రమోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ వార్డర్ సిరాజ్, దాద పీరా, క్లర్క్ రెహమాన్, అజ్మతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## దేశం కోసం ప్రాణాలు త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలి

### 11వ బెటాలియన్ కమాండెంట్ రవి శంకర్

సిద్దవటం సూర్యవాస్తవం: ఏపీఎస్పీ పోలీసులు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని 11వ బెటాలియన్ కమాండెంట్ రవి శంకర్ పిలుపు నిచ్చారు. సిద్దవటం మండలంలోని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ లో గురువారం 78వ





స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 11వ బెటాలియన్ కమాండెంట్ పి రవి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 11వ బెటాలియన్ లో అంకిత భావంతో పనిచేసిన అధికారులకు, సిబ్బంది, ఆఫీస్ స్టాఫ్ కి "సేవ పతకాలు", అప్రిసియేషన్ లెటర్స్ లను కమాండెంట్ చేతులమీదుగా అందజేశారు. కమాండెంట్ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాలు, ప్రాణాలు అర్పించడం వల్ల మనము స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. అలాంటి వారిని మరువకుండా వారిని స్ఫూర్తిగా తీసుకోని ముందుకు నడవాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశ భక్తి కలిగి ఉండాలని అవసరమైతే దేశం కోసం ప్రాణాలు త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యాక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఆర్. విల్సన్ కేర్, ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, ఏ.ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక నెహ్రూరోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి స్వేచ్ఛా భారతంకోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, నాయకులు స్మరించుకున్నారు. అనంతరం గాంధీరోడ్డులోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ




మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, ముక్తియార్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు, గ్రామ వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

ప్రొద్దుటూరు (సూర్య వాస్తవం): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



కార్యాలయం నందు గురువారం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ టంగుటూరి మారుతి ప్రసాద్, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, షేక్ జిలాన్, సత్యం అనిల్, సుబ్బారెడ్డి, పాతకోట వంశీధర్ రెడ్డి, పల్లా రమాదేవి, గంజికుంట రామ సుబ్బమ్మ, కొత్తపల్లి వార్డు మెంబర్ లక్ష్మీనారాయణ రెడ్డి, పలువురు మాజీ డైరెక్టర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగ ఫలమే నేటి స్వతంత్ర భారతం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): మహనీయుల త్యాగ ఫలమే నేటి స్వతంత్ర భారతమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన స్థానిక జార్జ్ క్లబ్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని క్లబ్ సభ్యులతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దాదాపు 200 సంవత్సరాల బ్రిటిష్ దాస్యశృంకలాల నుండి భారతమాత



విముక్తి కోసం ఎందరో పోరాడి స్వాతంత్ర్యం తీసికొని వచ్చారని, వారి త్యాగాలను మరవరాదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్తియార్, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహానుభావుల త్యాగల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం: తహశీల్దార్

సిద్దవటం సూర్యవాస్తవం: ఆంగ్లేయుల గుప్పెట్లో ఉన్న భారతదేశాన్ని ఎందరో మహానుభావుల త్యాగల





ఫలితమే స్వాతంత్ర్యం వచ్చిందని సిద్దవటం తహశీల్దార్ మురాషావలి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఒక నాటి జిల్లా కేంద్రమైన సిద్దవటంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.



**స్వాతంత్ర్య దినోత్సవం మొక్కలు నాటడం సంతోషకరం:**

78 వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు మొక్కలు నాటడం సంతోషకరమని తహసీల్దార్ మురాషావలి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం మట్లిరాజుల కోటలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ముఖ్య అతిధిగా విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 77 సంవత్సరాలు పూర్తి అయి 78 వ సంవత్సరంలోకి అడుగు పెట్టామన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురావస్తు సర్వేక్షణ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సిద్దవటం ఎంపిడిఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్లో, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అటవీశాఖ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రవేటు పాఠశాలల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆయా శాఖల అధికారులు, ఆయా పాఠశాలాల యజమాన్యాలు ఘనంగా నిర్వహించారు.

## ఎంపీజే ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 77 సంవత్సరాలు ముగించుకొని 78వ సంవత్సరములోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఎంపీజే ఆధ్వర్యంలో స్థానిక జిన్నా రోడ్డు లోని ఎంపీజే ఆఫీసు నందు గురువారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న మనకు స్వాతంత్రం వచ్చిది 1947కు ముందు భారత దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలిస్తూ మనల్ని బానిసలుగా చూస్తూ చిత్రహింసలకు గురి చేస్తూన్నా బ్రిటిష్ వారి దౌర్జన్యాలను చూసి పితామహుడు మహాత్మా గాంధీ, చంద్రశేఖర్ ఆజాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్,అష్ఫా ఖుల్లా ఖాన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, బహదూర్ షా జాఫర్, సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్,అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్, మహిళలు సైతం బేగం హజరత్ మహల్, అబిదాబాను బేగం, హాజీర బీబీ ఇస్మాయిలి, రాణీ లక్ష్మీబాయి, కస్తూరిబాయి గాంధీ ఇలా ఎందరో బ్రిటిష్ వారితో పోరాడి తెల్ల దొరలను తరిమి కొట్టి దేశాన్ని కాపాడుకోగలిగారు.అలా అందరూ కలిసి మెలిసి పోరాడి భారతదేశాన్ని స్వాతంత్రం తెచ్చుకున్నారు. మన దేశాన్ని మనమే పరిపాలించుకోవాలని, దేశంలో ఉండే ప్రతి ముస్లిం, హిందూ, క్రైస్తవులు, సిక్కులు, జైనులు కలసి ఒక రాజ్యాంగం తయారు చేసుకుని ప్రతి ఒక్కరికి ఈ దేశంలో స్వేచ్ఛగా జీవించే హక్కు ఉంది కుల మతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ రాజ్యాంగంలో రాసుకున్నాము, కానీ పాలకులు తమ స్వార్థం కోసం కులాల మతాల మధ్య చిచ్చు పెట్టి పరిపాలిస్తూ బ్రిటీష్ వారికి ఏమాత్రం తీసిపోని విధంగా పరిపాలన




చేస్తున్నారు. కానీ ఇప్పుడు మనం గాంధీజీ కలలు గన్న దేశాన్ని చూడలేకపోతున్నామన్నారు. ఎప్పుడూ చూసిన ఏదో ఒక రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తూ మణిపూర్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, గుజరాత్,బీహార్, లాంటి రాష్ట్రాలను అగ్నిగుండంలా తయారు చేశారు కావున పాలకులు పాలనపై దృష్టి పెట్టి శాంతియూత వాతావరణాన్ని కల్పించి భిన్నత్వంలో ఏకత్వంలా జీవించే లా అన్ని మతాల వారికి భరోసా కల్పించాలని పాలకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి,పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష,కార్యదర్శి మహమ్మద్ రఫీ,ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, మీడియా కార్యదర్శి అస్లం,జమాఅతే ఇస్లామీ జిల్లా అధ్యక్షుడు హుస్సేన్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆచంచలమైన దేశభక్తి కలిగిన పౌరులుగా ఎదగాలి

### 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పోతు గుంట రమేష్ నాయుడు

రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం: రాజంపేట లోని డిబిఎస్ పల్లి ప్రాథమిక పాఠశాల మరియు జానీ భాషా పురంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల నందు 78వ స్వాతంత్ర దినోత్సవ



సందర్భంగా జండా ఎగరవేయడం జరిగింది అనంతరం విద్యార్థులను ఉద్దేశించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో అచంచలమైన దేశభక్తి కలిగేలా చిన్నప్పటినుండి వారిని తీర్చిదిద్దాలని జాతీయ భావాలు దేశభక్తి ఈ దేశం పట్ల ప్రేమ ఇవన్నీ కూడా చిన్నప్పటినుంచే వారికి అలవాటు చేస్తే భవిష్యత్తులో మంచి పౌరులుగా ఈ దేశానికి ఎంతో ఉపయోగపడే విధంగా వారు తయారవుతారని లేకపోతే మన పురుగు దేశాలైన బంగ్లాదేశ్ శ్రీలంకలో ఇప్పుడు ఎలా జరుగుతుందో చూస్తున్నామని దానికి వారికి ఆ దేశం పట్ల ప్రజల పట్ల జాతీయ భావన లేకపోవడమే ఈ ధోరణికి కారణమని వారు అన్నారు కావున పిల్లలందరూ కూడా మంచి క్రమశిక్షణతో శీలవంతమైన విద్యను అభ్యసించాలని వారి సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో డిబిఎస్ పల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సుబ్బయ్య గారు విద్యార్థి కమిటీ చైర్మన్ చంద్రకళ ఉపాధ్యాయులు చంద్రారెడ్డి స్వర్ణలత సుబ్రమణ్యం రెడీ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు మంచి నృత్యాలు చేశారు విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మంచి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు

## దువ్వూరు మండలంలో ఘనంగా 78వ స్వాతంత్ర వేడుకలు

దువ్వూరు, సూర్య వాస్తవం : 78 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దువ్వూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ మధురవాణి, డిప్యూటీ తహసీల్దార్ ఆలీఖాన్ ఆర్ఐ జాన్సన్, వీఆర్వోలు మరియు రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి ఎంపీడీవో శివప్రసాద్, సూపరింటెండెంట్ నాగేంద్రబాబు, ఏపీవో వసంత కుమార్,ఈసి ఇందిరా ప్రియాంక, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, దువ్వూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో దువ్వూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, మన దేశ జాతీయ జెండాను ఆవిష్కరించి, జనగనమన గీతాలాపనలు చేశారు. అలాగే మండలంలోని 23 గ్రామపంచాయతీలలో పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. అనంతరం మిఠాయిలు



పంచుకుని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు .

## దేశభక్తి స్ఫూర్తి క్రమశిక్షణ అంకితభావంతో పారదర్శకమైన సేవలందించాలి

### కలెక్టరేట్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

అన్నమయ్య సూర్య వాస్తవం: దేశభక్తి స్ఫూర్తి క్రమశిక్షణ, అంకితభావంతో ప్రజలకు పారదర్శకమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఉదయం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎందరో మహనీయుల త్యాగ ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. దేశ స్వాతంత్రం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను, లక్ష్యాలను స్వీకరించి దేశభక్తి స్ఫూర్తితో అదే బాటలో పయనించాలన్నారు. భరత జాతి గర్వపడేలా రాష్ట్రం, దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దేశం మనకేమిచ్చిందని ఆలోచించకుండా దేశానికి మనం ఏమి



చేశామని ఒక మంచి ఆలోచనతో దేశ పౌరులుగా అంకితభావంతో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి వివేక్, డిఆర్ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, సమాచార శాఖ డిఐపిఆర్ఓ భరత్ కుమార్ రెడ్డి, డిపిఆర్ఓ పురుషోత్తం, సర్వే శాఖ ఏడి జయరాజ్, టూరిజం అధికారి నాగభూషణం, కలెక్టరేట్లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మెగా అభిమానులు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): పద్మభూషణ్, డాక్టర్ మెగాస్టార్, చిరంజీవి జన్మదిన వారోత్సవాల సందర్భంగా తొలి రోజు గురువారం మెగా అభిమానులు మొక్కలు నాటారు. పట్టణంలోని అమ్మ నాన్న మదర్ తెరిస్సా ఆశ్రమం నందు వారు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వారోత్సవాల సందర్భంగా ప్రతి రోజు ఒక కార్యక్రమం



నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు, రామారావు, షరీఫ్ టైర్స్, చంద్రధర్, బాబు రావు, మధు, చెన్నా రవి, పల్లా రఘు, రాజు, చిన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ లో మువ్వన్నెల జెండా రెపరెపలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ నందు గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ




సైనికులు రామకృష్ణారెడ్డి, ఓబన్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న విలేఖరులు జెండా వందనం చేసి జాతీయగీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ జాతీయ




జెండా ఆవిష్కరించారు. ఈ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కళాశాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి అందులో విజేతలుగా ఉన్నటువంటి వారికి మెడల్స్ బహుకరించారు. దేశభక్తి గీతాలతో విద్యార్థినీ విద్యార్థులు నృత్య ప్రదర్శన కూడా చేశారు. ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వారి యొక్క నైపుణ్య ప్రదర్శన కార్యక్రమాలు కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ముస్తఫా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామ్మోహన్, అధ్యాపకులు శారద, భవానీ, సలీం, దావీదు, కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య లో వేడుకగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రాజంపేట సూర్య వాస్తవం : రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం ఏజీఎం రమణయ్య, ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ




అమరుల త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవం అన్నారు. ప్రతి విద్యార్థి దేశం కోసం పోరాడిన మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు దేశభక్తిపై చిన్నతనం నుంచే అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జ్ సంధ్య, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, షాబు, నాగేంద్ర, మురళి మోహన్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ముక్కా

### సయ్యద్ మెహతాజ్ బేగం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి..

అన్నమయ్యజిల్లా ( రైల్వే కోడూరు సూర్య వాస్తవం:) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ స్థానిక తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపనంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సారథ్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయని ఆమె పేర్కొన్నారు. ఎంతోమంది మహానుభావుల త్యాగమే ఈ దినం మనం పిలుస్తున్న ఈ స్వేచ్ఛ ఊపిరి అని ఆమె తెలియజేశారు. స్వాతంత్రం అంటే ఈ దినం మనం జీవిస్తున్న జీవితం కాదు అని స్వాతంత్రం అంటే తమ మానా ప్రాణ ధన త్యాగాలను చూసి ఆనాడు బ్రిటిష్ వాళ్ళతో పోరాడి భారతావనికి సంకెళ్ళను తెంచారు అని ఆమె తెలియజేశారు. వాళ్ళ స్ఫూర్తితో ఈరోజు మనం ముందుకు సాగాలని సమాజానికి సేవ చేసే విధంగా నలుగురికి మంచి చేయాలని ఆలోచనతో ముందుకు సాగాలని అణగారిన వర్గాలకు అండగా ఉండాలని యువతకు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు మండల సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ సాహెబ్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగష్టు 15 :
జిల్లా సచివాలయం లో జాతి పిత మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళు లర్పించి జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్.. 78వ స్వాతంత్ర్య



దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ నందు జాతీయ పతాక ఆవిష్కరణ గావించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.. జిల్లా కలెక్టర్ తో పాటు కడా ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డి ఆర్ ఓ బి. పుల్లయ్య, డ్వామా పిడి ఎన్.రాజ శేఖర్ పాల్గొన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ గావించిన అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను వివరించారు కలెక్టర్.

## పలు ప్రభుత్వ కార్యాలయాల్లో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగష్టు 15 :
చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్, తదితర చోట్ల గురువారం 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. 1947వ సంవత్సరం ఆగస్టు 15న పూర్తి స్వతంత్రం రావడంతో, స్వతంత్ర సమరయోధులను మరొకసారి గుర్తు చేసుకుంటూ వారికి పేరుపేరునా మరొకసారి ధన్యవాదములు తెలిపారు. బ్రిటిష్ పరిపాలనలో మనం ఎన్నో కష్టాలను అనుభవించామని, పూర్తి స్వతంత్రం రావడంతో మనం ఈరోజు ఎంతో ఆనందంగా ఉన్నామని



అధికారులు తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సీఐ యు లక్ష్మయ్య, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో శివ శంకరయ్య, మండల కార్యాలయం నుండి తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు, జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు జె. సురేంద్రబాబు ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. కార్యక్రమంలో పలు పాఠశాల విద్యార్థులు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

బంగారుపాలెం సూర్య వాస్తవం న్యూస్ ఆగష్టు 15.
చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం కేజీ సత్రం గ్రామానికి చెందిన బి.చంగల్ రాయులు వయసు 83 సంవత్సరాలు బుధవారం రాత్రి 7:30 గంటల సమయంలో హర్యానా డాబా ఎదురుగా రోడ్డు క్రాస్ చేస్తుండగా, కారు గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో, ఎక్కువ గాయాలు కావడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా



మార్గమధ్యంలో చనిపోవడం జరిగింది. గురువారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసి వారు బంధువులకు అప్పగించడం జరిగింది. ఈ కేసును బంగారుపాలెం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మల్లప్ప కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## ఘనం గా స్వాతంత్ర్య వేడుకలు

కుప్పం ఆగష్టు 15 సూర్య వాస్తవం
కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా: జె . లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఎంతో మంది జాతీయ నాయకుల త్యాగఫలితమే ఈనాడు మనము అనుభవిస్తున్న స్వతంత్ర ఫలాలు. విద్యార్థులందరూ ఈ దశ నుండే జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని జాతీయ భావాలు పెంపొందించుకుని ముందుకెళ్లాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి. నారాయణ మూర్తి మాట్లాడుతూ తెల్ల దొరల పాలన లో అనేక బాధలు అనుభవిస్తూ, బానిసత్వం లో మగ్గిపోతున్న భారతీయులకు విముక్తి కల్పించిన మన జాతీయ నాయకులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భం గా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పాటల , క్విజ్,రంగోలి, వ్యాస రచనమరియువక్తృత్వపుపోటీలలో గెలిచిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు చంద్ర బాబు, ఐ, క్యూ, ఎ,సి కో ఆర్డినేటర్ ఎల్. బి ప్రదీప్ ,అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టడం తో ఈ వేడుక ఘనం గా ముగిసింది.



## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల ప్రగతిని వెల్లడించిన వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగష్టు 15:
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో భాగంగా గురువారం పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం జిల్లాలోని వివిధ శాఖలు సాధించిన ప్రగతిని వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ . . నవ్యాంధ్ర అభివృద్ధికి కోట్లమంది తెలుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 12న ప్రమాణస్వీకారం చేసి ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా 16,347 టీచర్ పోస్ట్ లకు మెగా డి ఎస్ సి దస్త్రంపై తొలి సంతకం చేశారని, ఇందులో జిల్లాకు 1,470 పోస్ట్ లు కేటాయించారన్నారు. ఏపి భూయాజమాన్య హక్కు చట్టం రద్దుపై రెండవ సంతకం, ఫించన్ల నగదు పెంపుపై మూడవ సంతకం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణనలపై తరువాతి సంతకాలు చేశారన్నారు. పేదల సేవలో ప్రతి నెలా ఒకటవ తేదీన ఎన్ టి ఆర్ భరోసా పథకం ద్వారా 2024 ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు 2,71,442 మందికి 418.13 కోట్ల రూపాయలు అందించామని, జిల్లాలో 32 మండలాలలో 44 చంద్రన్న సంచార రథంతో ఇంటింటికీ వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాం. చందలన్న సంచార రథంతో 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విలేజ్ హెల్త్ క్లినిక్ ల ద్వారా సచివాలయాల స్థాయిలో ఆరోగ్య సేవలు అందిస్తున్నామని, నిరుపేదలకు 5 రూపాయలకే భోజనం, అల్పాహారం మూడు పూటలా కడుపు నిండా భోజనం చేసేందుకు అన్నా క్యాంటీన్ లను కుప్పం, పలమనేరు, పుంగనూరు పట్టణాలలో ఈ నెల 16 నుండి రానున్నాయని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" ద్వారా జిల్లాలోని 2,444 పాఠశాలల్లో ఉన్న 1,63,704 మంది పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారంతో



కూడిన మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నామని, భూ ఆక్రమణలు, 22ఏ భూముల తారుమారుకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ వీటి పరిష్కారం నిమిత్తం సెప్టెంబర్ మొదటి వారం నుండి గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. రైతు సంక్షేమంలో భాగంగా పిఎం కిసాన్ కింద 1,75,051 రైతు కుటుంబాలకు రూ.35 కోట్ల రూపాయలు జమచేసామని, ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ఆధునిక సాగునీటి పద్ధతుల ఏర్పాటుకు పెద్ద ఎత్తున సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామన్నారు. 2024-25 సంవత్సరానికి గాను జిల్లాలో గోకులం పథకం ద్వారా 70 నుంచి 90 శాతం సబ్సిడీపై పశువులకు, మేకలకు, గొర్రెలకు, కోళ్లకు గోకులం షెడ్లు ఉపాధి హామీ పథకం క్రింద నిర్మించుటకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ పథకాన్ని ప్రధానమంత్రి ఆవాస్ యోజన-2.0 కేంద్ర ప్రభుత్వంతో అనుసంధానం చేసి ఇకపై కొత్తగా ఎంపిక చేసే లబ్దిదారులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు అందించనున్నామని తెలిపారు. జల జీవన్ మిషన్ క్రింద ప్రతి గృహానికి సురక్షిత తాగునీటిని సరఫరా చేసేందుకు 431 కోట్ల రూపాయలతో 5,041 పనులు గుర్తించగా



2,395 పనులు పూర్తి చేశామన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 1,871 ఎస్ హెచ్ జి లకు 142 కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజి రుణాలు, స్త్రీనిధి కింద ఈ ఏడాది ఇప్పటి వరకు 7,569 సంఘాలకు 51 కోట్లు రుణ సౌకర్యం కల్పించామన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను ఇప్పటి వరకు 97,745 వేల కుటుంబాలకు 33.02 లక్షల పనిదినాలు కల్పించి 125.25 కోట్ల రూపాయలు ఖర్చు చేసామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా 2024 ఏప్రిల్ నుండి జూలై వరకు 567 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామని, జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా 97 కిలోమీటర్ల మేర బెంగళూరు - చెన్నై ఎక్స్ప్రెస్ నిర్మాణం మరియు 75 కిలోమీటర్ల మేర చిత్తూరు - తచ్చూరు 6 లేన్ల రహదారి నిర్మాణం 2024 చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు.

## భారతదేశంలో జీవించడం ఎంతో అదృష్టం..

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**ఘనంగా నగరపాలక కార్యాలయంలో**
**స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**
**జెండా ఎగరేసిన మేయర్ అముద**
**గాంధీ విగ్రహం వద్ద జెండా ఎగరవేసిన**
**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగష్టు 15 :
భారతదేశంలో జీవిస్తుండడం ఎంతో అదృష్టంగా భావించాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. భారత 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో ఘనంగా జరిగాయి. నగర మేయర్ ఎస్ అముద జాతీయ జెండా ఎగురవేయగా... ఎమ్మెల్యే, కమిషనర్ డా. జె అరుణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, అధికారులు జెండా వందన సమర్పించారు.
ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచంలో, మన చుట్టూ ఉన్న అనేక దేశాల్లో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల కారణంగా ప్రజల స్వేచ్ఛగా జీవించలేక అవస్థలు పడుతున్నారు. కానీ మనం భారతదేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే గొప్ప నాయకుల పాలన దక్షిత వల్లనే. వంద ఏళ్ళు పరాయి పాలనలో మగ్గిన మనం.. అనేక ఉద్యమాలు, లక్షలాదిమంది ప్రాణత్యాగాలతో స్వతంత్రం సాధించుకుని 77 సంవత్సరాల గడిచిపోయాయి. 78వ స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న ప్రస్తుత తరుణంలో నాటి త్యాగమూర్తుల స్ఫూర్తిని అందుపుచ్చుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారతదేశ ప్రపంచానికి ఒక మార్గదర్శిగా మారిందని.. ప్రపంచంలోని పలు బలమైన దేశాలను మన భారతీయులు పరిపాలించే స్థాయికి ఎదిగామన్నారు. ఇదే స్ఫూర్తితో మనల్ని మనం అభివృద్ధి చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. నగరపాలక సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మేయర్ ఎస్ అమద "వందేమాతరం.. అంటాం అందరం..." దేశభక్తి గీతాన్ని ఆలపించారు. గొప్ప నాయకుల స్ఫూర్తితో అందరం ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ... ఎందరో





త్యాగమూర్తుల బలిదానాల ఫలితంగా నేను మనం స్వచ్ఛ వాయువులు పిలుస్తున్నామన్నారు. స్వతంత్రం సాధించడం కోసం పోరాడిన మహానుభావుల జీవిత చరిత్రలను నేటి బాలలు, యువత తెలుసుకోవాలన్నారు. వారి అడుగుజాడల్లో ముందుకు సాగాలని అప్పుడే దేశం, రాష్ట్రం, మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో భాగంగా నగరపాలక పరిధిలో పారిశుద్ధ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు యూనిఫాం, ఇతర వస్తువులను ఎమ్మెల్యే, మేయర్ పంపిణీ చేశారు. 490 మంది పారిశుద్ధ్య కార్మికులకు మూడు చీరలు(మహిళలకు) దుస్తులు (పురుషులు), మూడు టవర్లు, 4.200లీ. కొబ్బరి నూనె, రెండు జతల ఆప్రాన్లు, యూనిఫామ్ రెండు జతలు, సబ్బులు-12, చెప్పులు జత, చేతి గ్లౌజులు జత పంపిణీ చేశారు. 172 మంది ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. నగరపాలక కార్యాలయంలో వార్డుల వారీగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. కార్యాలయంలోని మహాత్మా గాంధీ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహ కూడలిలో ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఎగురవేశారు. జాతీయ రంగుల్లోని బెలూన్లను, శాంతికపోతాలను ఎగురవేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, ఇతర అధికారులు, పలువురు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం...

**త్యాగధనుల ఆశయాలను కొనసాగిద్దాం**
**వికసిత ఆంధ్రప్రదేశ్ సాధనే ధ్యేయంగా పనిచేద్దాం**
**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ..**

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగష్టు 15
దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు . త్యాగధనుల ఆశయాలను కొనసాగిస్తూ.., వికసిత ఆంధ్రప్రదేశ్ సాధనే ధ్యేయంగా పనిచేద్దామని పిలుపునిచ్చారాయన. చిత్తూరులోని చిత్తూరు పార్లమెంటు కార్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద రావు ముందుగా చిత్తూరు పార్లమెంటు ప్రజలకు స్వాతంత్ర్య దినోత్స శుభాకాంక్షలు తెలిపారు. భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయం అని అన్నారు. హర్‌ఘర్ తిరంగా పేరుతో దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరుగుతున్నాయన్నారు. దేశం కోసం తమ జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. త్యాగాలకు ఈ దేశం రుణపడి ఉందని పేర్కొన్నారు. శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆ నాడు 40 కోట్ల మంది పోరాడారని గుర్తు చేశారు. ఇవాళ దేశ జనాభా 140 కోట్లకు చేరుకుందని, మనమంతా వారి కలలను సాకారం చేయాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని తెలిపారు.

చిత్తూరు పరేడ్ మైదానంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రితో కలిసి పాల్గొన్న చిత్తూరు ఎంపీ. చిత్తూరులోని పరేడ్ మైదానంలో వేడుకగా జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య



కుమార్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. అక్కడే ఎగురవేసిన మువ్వన్నెల జెండాకు రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యేలు గురుజాల జగన్మోహన్ మురళీమోహన్ గారితో కలిసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కలసి పదాతి దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులను సత్కరించి గౌరవించారు.అలాగే ప్రతిభ కనబరిచిన పోలీసులు, అధికారులు, విద్యార్థులకు ప్రతిభా పుష్కారాలను అందజేశారు. వారి సేవలను కొనియాడారు.

## స్వాతంత్ర వీరుల కష్ట ఫలితమే విముక్తి

అన్నమయ్య జిల్లా (రైల్వే కోడూరు సూర్య వాస్తవం)
భారతదేశంలో స్వాతంత్ర వీరుల పోరాట ఫలితమే, బానిసత్వం నుండి విముక్తి కలగడానికి 78 సంవత్సరాలు పూర్తయిందని రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ముక్కారూపానంద రెడ్డి లు అన్నారు. గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మండలంలోని పలు శాఖ అధికారుల సమక్షంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. అనంతరం ఆనాటి స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే ఈనాడు భారతదేశం స్వేచ్ఛ స్వాతంత్రాన్ని కలిగి ఉన్నదని అన్నారు. ప్రస్తుత భావి భారత పౌరులు అందరూ ఆనాటి స్వాతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర, మణి , పి సి ఎన్ బ్రదర్స్, కట్టా గుండయ్య నాయుడు, కొండేటి వెంకటరమణ, కొక్కంటి శివ, ఎంపీడీవో జాషువా, వ్యవసాయ అధికారి సుధాకర్, సిడిపిఓ సౌభాగ్యమ్మ, వెలుగు రవి, మల్లికార్జున, ఏపీఓ ఉమా, ఎంఈఓ సుందర బాబు, ఈ ఓ ప్రసాద్, సర్పంచులు శివయ్య దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఆనాల చెంగల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీస్ నందు ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగష్టు 15 :
జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్. పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి



జెండా వందనం గావించారు. ఈ సందర్భంగా, పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిత్తూరు ఎస్పీ సతీమణి శ్రీమతి హర్షిత కూడా పాల్గొని ఎన్ సి సి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఆర్. ఐ. ఎంటిఓ భాస్కర్ మరియు క్యాంప్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సిపిఐ కార్యాలయంలో మువ్వన్నెల జాతీయ జెండా ఆవిష్కరణ

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగష్టు 15 :
భారతదేశ 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15వ తారీఖున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో మువ్వన్నెల జాతీయ జెండాను సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ నాగరాజు జెండా ను



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడి అసువులు బాసిన త్యాగ పురుషులను తలచుకొని కొనియాడారు భారత దేశ సమగ్రత కోసం, సమైక్యత కోసం, కుల మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం భారతదేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం, దేశం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలుగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యమూర్తి, దాసరి చంద్ర, రఘు, విజయ గౌరీ, రమాదేవి, జమిలాబి, కుమారి, కోమల, కవిత, లతా రెడ్డి, మనిమేగల, కృష్ణ, గిరిజ , సుధాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల బలిదానమే మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం

**సమర యోధుల సేవలు వెలకట్టలేనివి**
**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

కుప్పం ఆగష్టు 15 సూర్య వాస్తవం
200 సంవత్సరాల బ్రిటిష్ సామ్రాజ్యపు బానిసత్వాన్ని ఎదిరించి భావితరాలకు స్వాతంత్ర్య ఫలాలను అందించాలని తమ ప్రాణాలను త్యాగం చేసి మనకు స్వాతంత్రం అందించిన ఎందరో మహానుభావుల కారణంగానే మనం ఈ స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. గురువారం ఆయన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.ఈ



సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకున్న ప్రతిసారీ ఆ త్యాగధనులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని కోరారు. స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బాలికల ప్రభుత్వ పాఠశాల, మున్సిపల్ కార్యాలయం, గాంధీ విగ్రహం ఎదుట, కుప్పం రెస్కో కార్యాలయాలతో పాటు కుప్పం వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నారాయణ స్కూల్, వినాయక ఆటో స్టాండ్, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ జాతీయ జెండాకు వందనం చేసి ఆవిష్కరించారు. కుప్పం మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకు ప్రశంస పత్రాలు అందజేశారు. అంతకుముందు నేతాజీ సుభాష్ చంద్రబోస్, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ పొట్టి శ్రీరాములు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని వారి త్యాగ ఫలితమే మనకు స్వాతంత్ర్యం లభించిందని వారి సేవలకు విలువ కట్టలేమన్నారు. దేశ సమైక్యతను కాపాడేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పిఎస్ మునిరత్నం, రాష్ట్ర సమన్వయ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ డి సుధీర్, అధికారులు కుప్ప మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాస్ రావు, ఎంపీడీవో ఖాదర్బాషా, తహసిల్దార్ చిట్టిబాబు, నేతలు రాజ్ కుమార్, కుప్పం మాజీ సర్పంచ్లు గోపీనాథ్, డాక్టర్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు దాము, జాకీర్, నేతలు మంజునాథ్, జనసేన, బిజెపి, నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

**చెన్నూరు మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తం రాజు**



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సినిమా CINEMA







## హరీషం శంకర్ ..మార్క్ కనిపించని చిత్రం

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఈసారి బాక్సాఫీస్ పోటీలో నిలిచిన చిత్రాల్లో 'మిస్టర్ బచ్చన్' ఒకటి. టీజర్, ట్రైలర్లలో రవితేజ మార్క్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగా కనిపించడం.. పాటల్లో భాగ్యశ్రీ అందచందాలు ఆకట్టుకోవడంతో ప్రేక్షకుల్లో దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దమ్ము, ధైర్యం, నిజాయితీ కలిగిన ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ బచ్చన్ నమ్మిన విలువల కోసం అవసరమైతే దేశ ప్రధాని మాటకైనా ఎదురు చెప్పేందుకు వెనకాడడు. అతను ఓసారి అవినీతి పరుడైన ఓ పొగాకు వ్యాపారిపై రైడ్ చేసి పెద్ద మొత్తంలో నల్లధనాన్ని పట్టుకుంటాడు. కానీ, పై అధికారులు బచ్చన్‌ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తారు. దీంతో అతను సొంతూరు కోటిపల్లికి వెళ్లి ఆర్కెస్ట్రా ట్రూప్ పెట్టుకుంటాడు. అక్కడే జిక్కీ (భాగ్యశ్రీ)ని చూసి తొలి చూపులోనే మనసు పారేసుకుంటాడు. వీళ్ల ప్రేమను పెద్దల అంగీకారంతో పెళ్లి పీటలెక్కిద్దామనుకుంటున్న తరుణంలో.. బచ్చన్‌కు మళ్లీ ఉద్యోగంలో చేరమని ఆదాయపన్ను శాఖ నుంచి ఫోన్ వస్తుంది. దీంతో ఓవైపు పెళ్లి సెట్టయినా తన డ్యూటీలో భాగంగా ఎంపీ ముత్యం జగ్గయ్య (జగపతిబాబు) ఇంట్లో రైడ్ చేయాల్సి వస్తుంది. దేశ చరిత్రలోనే ఆదాయ పన్ను శాఖ చేసిన ఓ అతి పెద్ద రైడ్‌ను ఆధారం చేసుకొని హిందీ రైడ్‌ను రూపొందించిన సంగతి తెలిసిందే. హరీష్ ఆ కథనే తనదైన శైలి మార్పులు – చేర్పులతో.. రవితేజ మార్క్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ జోడించి సరికొత్తగా తెరపై చూపించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా మాతృకతో పోల్చితే ఈ చిత్ర విషయంలో హరీష్ చేసిన పెద్ద మార్పు.. అక్కడ లేని లవ్‌ట్రాక్‌ను ఇక్కడ జోడించడమే. అదే ఈ సినిమాకి ప్రధాన బలం. ప్రథమార్ధాన్ని నిలబెట్టడంలో.. ప్రేక్షకులకు కావాల్సినంత కాలక్షేపాన్నివ్వడంలో ఈ ట్రాకే ముఖ్య భూమిక పోషించింది. మిస్టర్ బచ్చన్ పేరు వెనకున్న కథ.. ఆ క్యారెక్టర్‌ను ఎస్టాబ్లిష్ చేసిన విధానం అలరిస్తాయి. బచ్చన్ సస్పెండ్ అయ్యి కోటిపల్లికి చేరడంతో కథ రొమాంటిక్ కోణంలోకి మలుపు తిరుగుతుంది. పాత హిందీ క్లాసిక్స్‌తో ముడిపెట్టి నాయకానాయికల లవ్‌ట్రాక్‌ను నడిపిన తీరు.. వాళ్ల మధ్య నడిచే క్యాసెట్స్ ప్రేమ రాయబారాలు అన్నీ ప్రేక్షకుల్ని వెనకటి రోజుల్లోకి తీసుకెళ్లిపోతాయి. దీనికి తోడు మధ్యలో దొరబాబుగా సత్య చేసే అల్లరి ప్రేక్షకులకు కావాల్సినంత వినోదం పంచుతుంది. సరిగ్గా విరామానికి ముందు ముత్యం జగ్గయ్య ఇంటిపై రైడ్‌కు వెళ్లడం.. ఆ తర్వాత అక్కడ బచ్చన్ చేసే యాక్షన్ హంగామా.. కథను రసవత్తరంగా మారుస్తాయి.అయితే ప్రథమార్ధంలో కనిపించిన హరీష్ మార్కు మ్యాజిక్ ద్వితీయార్ధంలో సన్నగిల్లింది. ప్రతినాయకుడి అక్రమార్జనను తవ్వితీసే ప్రక్రియలో హీరో బుర్రకు పదును పెట్టే సన్నివేశాలు కొన్ని అయినా ఉంటే బాగుండేది. ఆరంభంలో జగ్గయ్య పాత్రను కరుడుగట్టిన విలన్‌లా చూపించినప్పటికీ.. తన నుంచి బచ్చన్‌కు ఎలాంటి సవాళ్లు ఎదురవవు. దీంతో కథలో సంఘర్షణ తగ్గింది. మధ్యలో సిద్ధు జొన్నలగడ్డ యాక్షన్ సీక్వెన్స్ కథకు కాస్త ఊపు తీసుకొచ్చినా, ఒక సాధారణ క్లైమాక్స్‌తో సినిమా ముగుస్తుంది.




## చిత్రసీమలో కొనసాగాలా వద్దా అన్నది ప్రేక్షకుల నిర్ణయం

నటనకు ఫుల్‌స్టాప్ పెట్టనున్నారంటూ వస్తోన్న వార్తలపై కంగనా రనౌత్ మరోసారి స్పందించారు. తన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె ఈ విషయంపై మాట్లాడారు. ఇండస్ట్రీలో కొనసాగాలా.. లేదా అనేది ప్రేక్షకులు నిర్ణయిస్తారన్నారు. 'నేను నటిగా కొనసాగాలా.. వద్దా అనేది ప్రేక్షకుల తీర్పుపై ఆధారపడి ఉంటుంది. రాజకీయాల్లోకి వస్తానని ఎప్పుడూ అనుకోలేదు. కానీ, ప్రజలు నన్ను గెలిపించి నాయకురాలిని చేశారు. ఏ పార్టీ తరఫున పోటీ చేశాననేది పక్కన పెడితే.. నేను ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు బలంగా కోరుకున్నారు. అందుకే నన్ను గెలిపించారు. అలాగే 'ఎమ్జంగ÷న్సీ' ఫలితంపై నా నటన జీవితం ఆధారపడి ఉంది. నేను అనుకున్న విజయం సొంతమైతే ఇండస్ట్రీలో ఉంటాను. ఒకవేళ రాజకీయాల్లో నా అవసరం ఎక్కువ ఉందని భావిస్తే ఆ రంగంలోనే కొనసాగుతా. మనకు అవసరమైన, గౌరవనీయమైన చోట ఉండాలి. ప్రస్తుతానికి ఈ విషయంలో నేను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు' అని చెప్పారు. ఇక కంగనా నటించిన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది.

## చియాన్ విక్రమ్ నటన అదుర్స్

విలక్షణతకు మారు పేరు చియాన్ విక్రమ్. తను గతంలో నటించిన 'శివపుత్రుడు, అపరిచితుడు, నాన్న, ఐ' వంటి చిత్రాలెన్నో ఆయన ప్రత్యేకతకు అద్దం పడుతుంటాయి. ఆ కోవలోనే తాజాగా వచ్చిన చిత్రం 'తంగలాన్'. రజనీకాంత్‌తో కబాలి, కలా వంటి చిత్రాలను రూపొందించిన పా రంజిత్ ఈ సినిమాకు దర్శకుడు. అగష్టు 15 స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే చాలా ప్రాంతాలో సనిమా విడుదలవడంతో అనేక మంది మూవీని చూసి తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. విక్రమ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ ఈ చిత్రమని, విక్రమ్ నటనకు ఓ దండం అంటూ చాలా మంది హ్యాట్సాప్ చెబుతున్నారు. మరికొంతమంది ఓ మెట్టు పైకెక్కి విక్రమ్ ఓ పది మంది కమల్‌హాసన్‌లను చూసినట్లుగా ఉందని కొనియాడుతున్నారు. పార్వతి, మాళవికల నటన న్యాచురల్‌గా ఉందని, పా రంజిత్ తీసుకున్న స్జబెక్ట్ ఎక్సలెంట్‌గా ఉందంటున్నారు. సినిమా కోరాల్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యం కేజీఎఫ్ కన్నా బాగా చయించారని పోస్టు చేస్తున్నారు. అదేవిధంగా జీవీ ప్రకాశ్ సంగీతం సినిమా రేంస్థాయిని రెట్టింపు చేసిందని ముఖ్యంగా బ్యాగ్రౌండ్ స్కోర్ గూస్ బంప్స్ తెచ్చేలా ఉందంటూ చాలామంది సినిమాను ఆకాశానికెత్తేస్తున్నారు. తమిళనాట అయితే అభిమానుల సందడి వీర లెవల్‌లో ఉంది,




## తెలంగాణ సంస్కృతికి దగ్గరగా పొట్టేల్

మల్లేశం, వకీల్‌సాబ్ సినిమాలతో నటిగా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న టాలీవుడ్ భామ అనన్య నాగళ్ల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పొట్టేల్. 'సవారీ' ఫేం సాహిత్ మోత్ఖురి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథాంశంతో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన బుజ్జి మేక సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. గుర్రంగట్టు ప్రాథమిక పాఠశాల ముందు తన కుటుంబంతో దిగిన లుక్ ఒకటి షేర్ చేస్తూ.. ఈ మూవీని దసరా కానుకగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే విడుదల తేదీ ఎప్పుడనేది క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. పొట్టేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగను హైలెట్ చేస్తున్న దృశ్యాలు.. వేడుకల్లో అమ్మవారి ముందు పొట్టేల్‌ను బలి ఇవ్వడం, జోగిని రంగం ప్రదర్శించడం లాంటి విషయాలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ చిత్రాన్ని ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిధి క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# ఆటలు SPORTS



## నీరజ్ చోప్రాతో ప్రేమ నిజం కాదు

పారిస్ ఒలింపిక్స్ 2024లో రెండు పతకాలు సాధించి రికార్డు సృష్టించిన భారత షూటర్ మను బాకర్ పేరు సోషల్ మీడియాలో మార్మోగిపోతోంది. మను ఏం చేసినా అది ట్రెండింగ్‌లోకి వచ్చేస్తోంది. ఈ క్రమంలోనే భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాతో మను మాట్లాడిన వీడియో ఇటీవల వైరల్ అయింది. అంతేకాదు మను తల్లి నీరజ్‌తో మాట్లాడడం, తలపై చోప్రా చేతిని ఉంచి ఒట్టు తీసుకున్నట్లుగా కనిపించడంతో నెట్టింట ఊహాగానాలు మరో స్థాయికి వెళ్లాయి. మనుతో నీరజ్ ప్రేమలో ఉన్నాడని, త్వరలోనే ఇద్దర పెళ్లి జరిగే అవకాశాలు ఉన్నాయని వార్తలు చక్కర్లు కొట్టాయి. నీరజ్ చోప్రాతో ప్రేమ, పెళ్లి వార్తలను మను బాకర్ కుటుంబసభ్యులు ఖండించారు. తాజాగా మను కూడా స్పందించారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. 'నెట్టింట వచ్చిన వార్తలను నేను కూడా విన్నాను. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. నీరజ్ చోప్రాతో నేను మాట్లాడాను. అప్పుడు ఎవరో వీడియో తీశారు. మా మధ్య పెద్దగా ఇంటరాక్షన్ లేదు. ఈవెంట్ల సందర్భంగా కలిసినప్పుడే మాట్లాడుకుంటాం. మేమిద్దరం ప్రేమలో ఉన్నట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవం. మా అమ్మ నీరజ్‌తో మాట్లాడినప్పుడు నేను అక్కడ లేను. వారిద్దరూ ఏం మాట్లాడుకున్నారో నాకు తెలియదు' అని మను చెప్పారు. పారిస్ ఒలింపిక్స్‌లో మను బాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్యం గెలిచింది. షూటర్ సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి 10 మీటర్ల పిస్టల్ మిక్స్‌డ్ డబుల్స్‌లో మరో కాంస్య పతకం కైవసం చేసుకుంది. పారిస్ ఒలింపిక్స్ ముగింపు వేడుకల్లో హాకీ దిగ్గజం పీఆర్ శ్రీజేశ్‌తో కలిసి భారత పతాకధారిగానూ మను వ్యవహరించారు. మరోవైపు జావెలిన్ త్రో ఫైనల్లో రెండో స్థానంలో నిలిచిన నీరజ్ చోప్రా రజతం సాధించాడు.

## సంజూ శాంసన్‌కు దక్కని చోటు..

సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం కానున్న దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీ 2024 కోసం బీసీసీఐ సెలెక్టర్లు బుధవారం నాలుగు జట్లను ప్రకటించారు. శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, అభిమన్యు ఈశ్వరణ్, శ్రేయస్ అయ్యర్‌లను కెప్టెన్‌లుగా ఎంపిక చేశారు. అయితే దులీప్ ట్రోఫీకి టీమిండియా వికెట్ కీపర్ సంజూ శాంసన్‌ను బీసీసీఐ సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. వికెట్ కీపర్‌లుగా ధ్రువ్ జురెల్, ఎన్ జగదీషన్, అభిషేక్ పోరెల్, ఇషాన్ కిషన్, కేఎస్ భరత్‌లకు అవకాశం ఇచ్చారు. ఐపీఎల్ 2024లో అదరగొట్టిన సంజూ శాంసన్‌కు టీ20 ప్రపంచకప్ 2024లో చోటు దక్కింది. మెగా టోర్నీకి ఎంపికైనా.. ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం రాలేదు. ఇటీవల శ్రీలంక పర్యటనలో వచ్చిన రెండు అవకాశాలను సంజూ వృథా చేసుకున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దాంతో సంజూని సెలెక్టర్లు పూర్తిగా పక్కనపెట్టారు. సంజూ ఎంపిక కాకపోవడంపై సోషల్ మీడియాలో అతడు మరోసారి చర్చల్లోకి వచ్చాడు. సంజూకు మరోసారి అన్యాయమే జరిగింది' అని కొందరు.. 'పాపం సంజూ' అని మరికొందరు అంటున్నారు. ఐపీఎల్‌లో ఇరగదీస్తాడు కానీ జాతీయ జట్టులో రాణించడు అనే అపవాదు సంజూ శాంసన్‌కు ఉంది. ఐపీఎల్ ప్రదర్శనతో భారత జట్టులో చోటు దక్కించుకుని.. అంతర్జాతీయ మ్యాచ్‌లలో చేతులెత్తేస్తాడు. తాజాగా కూడా ఇదే జరిగింది. ఇక సంజూ కెరీర్ క్లోజ్ అయినట్టే అని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. భారత్ తరఫున 30 టీ20లు, 16 వన్డేలు ఆడి.. 1000 పరుగులు కూడా చేయలేదు. ఐపీఎల్‌లో 168 మ్యాచ్‌లలో 4419 రన్స్ చేశాడు.



## డే/నైట్ టెస్టులు భారత్‌లో నిర్వహించడం లేదు

ఇటీవలి కాలంలో ప్రతి సిరీస్‌లో ఒక్క డే/నైట్ టెస్టు (పింక్ టెస్టు) అయినా ఏర్పాటు చేయడం సాధారణమైంది.

ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ దేశాల్లో ఎక్కువగా పింక్ బాల్ టెస్టులు జరుగుతున్నాయి. భారత్ వేదికగా జరిగే సిరీసుల్లో మాత్రం పింక్ టెస్టు ఆడటం లేదు. చివరిసారిగా 2022లో శ్రీలంకతో భారత్ తలపడింది. ప్రపంచంలోనే ధనిక బోర్డు అయిన బీసీసీఐ ఆధ్వర్యంలో ఇప్పటివరకు కేవలం మూడు మ్యాచులే జరిగాయంటే ఆశ్చర్యపోవాల్సిన విషయమే. భారత్‌లో పింక్ టెస్టులు ఎందుకు నిర్వహించడం లేదో బీసీసీఐ కార్యదర్శి జై షా సమాధానం ఇచ్చారు. వచ్చే నెలలో భారత్ పర్యటనకు బాంగ్లాదేశ్ రానుంది. ఈ రెండు పర్యటనలో టెస్టులు, మూడు టీ20లు జరగనున్నాయి. తాజాగా జై షా మాట్లాడుతూ%ొ% 'భారత్‌లో పింక్ టెస్టులు ఆడకూడదనే నిబంధనలు లేవు. మన స్టేడియాల్లో డే/నైట్ మ్యాచ్‌లు ఆడితే రెండు రోజుల్లోనే ఫలితం వస్తుంది. దాంతో అభిమానులు, బ్రాడ్‌కాస్టర్లు ఆర్థికంగా నష్టపోతారు. టెస్టు మ్యాచ్ కోసం ఫాన్స్ ఐదు రోజుల పాటు టికెట్‌ను కొనుగోలు చేస్తాడు. కేవలం 2–3 రోజుల్లోనే మ్యాచ్ ముగిసిపోతే తీవ్ర నిరాశకు గురవుతాడు. మిగతా రోజులకు రిఫండ్ ఉండదు' అని అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న జాతీయ క్రికెట్ అకాడమీ కొత్త క్యాంపస్‌లో అథ్లెట్లకు సైతం సేవలు అందిస్తామని జై షా చెప్పారు. 'నీరజ్ చోప్రా వంటి ఒలింపిక్ అథ్లెట్లకూ మెరుగైన సేవలు అందించాలన్నదే మా లక్ష్యం. త్వరలోనే కొత్త ఎన్‌సీఏను ప్రారంభిస్తాం. ఇందులో మూడు ప్రపంచస్థాయి మైదానాలు, 45 ప్రాక్టీస్ పిచ్‌లు, ఇండోర్ క్రికెట్ పిచ్‌లు, ఒలింపిక్ సైజ్ స్విమ్మింగ్ ఫూల్ తదితర సదుపాయాలు ఉన్నాయి. మౌలిక వసతులు అందరు క్రీడాకారులకు ఉపయోగపడతాయి' అని చెప్పుకొచ్చారు.

### విదేశీ గడ్డపై విశ్వరూపం చూపించిన యుజ్వేంద్ర చాహల్

చాలా కాలం పాటు భారత జట్టుకు దూరమైన స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కౌంటీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. అరంగేట్రం మ్యాచ్ లోనే పంజా విసిరాడు. బుధవారం అతను నార్తాంప్టన్‌షైర్ కు అరంగేట్రం చేశాడు. తన అరంగేట్రం మ్యాచ్ లోనే మాజీ కౌంటీ జట్టు కెంట్ స్పిట్ ఫైర్స్ పై 10 ఓవర్లలో 14 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. అంతేకాదు., ఈ సమయంలో అతను 5 మెయిడెన్ ఓవర్లు కూడా వేశాడు. చాహల్ ప్రదర్శనతో, నార్తాంప్టన్ షైర్ 9 వికెట్ల తేడాతో కెంట్ స్పిట్‌ఫైర్స్ ను ఓడించింది. చాహల్‌తో పాటు జస్టిన్ బ్రాడ్ కూడా బాగా బౌలింగ్ చేశాడు. అతను 16 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. చాహల్, బ్రాడ్ అద్భుత బౌలింగ్ కారణంగా ప్రత్యర్థి జట్టు 35.1 ఓవర్లలో 82 పరుగులకే కుప్పకూలింది. కెంట్ స్పిట్‌ఫైర్స్ బ్యాట్స్మెన్స్ లో జాడిన్ డెన్లీ (22), ఎకాన్ష్ సింగ్ (10), మాట్ పార్కిన్సన్ (17 ) పరుగులు మినహాయించి ఎవరు కూడా రెండు అంఖ్యల స్కోర్ ను చేరుకోలేకపోయారు. అనంతరం నార్తాంప్టన్‌షైర్ 14 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 86 పరుగులు చేసి 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టోర్నమెంట్‌లో చివరి మ్యాచ్ ని ఆడుతున్న నార్తాంప్టన్ షైర్ ఈ సీజన్ లో మొదటి విజయం సాధించింది. ఇంతకు ముందు ఆ జట్టు 6 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఇకపోతే అంతర్జాతీయ క్రికెట్‌లో చాహల్ గణాంకాలను పరిశీలిస్తే, అతను తన కెరీర్‌లో ఇప్పటివరకు 72 వన్డేలు, 80 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. చాహల్ ఇంకా టెస్టుల్లో అరంగేట్రం చేయలేదు. వన్డేల్లో 69 ఇన్నింగ్స్‌ల్లో 121 వికెట్లు పడగొట్టాడు. సగటు 27.13, ఎకానమీ 5.26. అలాగే అంతర్జాతీయ టీ20లో 79 ఇన్నింగ్స్‌లలో 96 వికెట్లు పడగొట్టాడు.



### క్రీడాకారులకు గుడ్ న్యూస్ చెప్పిన జై షా..

ఇటీవలే పారిస్ ఒలింపిక్స్ 2024 ముగిసింది. ఈసారి భారతదేశం నుంచి 117 మంది అథ్లెట్ల బృందం పాల్గొనగా.. అందులో దేశానికి 1 రజతం, 5 కాంస్య పతకాలు మాత్రమే వచ్చాయి. అయితే ఇప్పుడు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) సెక్రటరీ జై షా క్రీడాకారులకు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో కొత్త జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఎ) సిద్ధమవుతుందని.. ఇందులో క్రికెటర్లతో పాటు జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా సహా ఇతర అథ్లెట్లు కూడా ప్రాక్టీస్ చేయగలరని ఆయన చెప్పారు. వారికి అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తామన్నారు. భారత అథ్లెట్లను ఆదుకునేందుకు బీసీసీఐ ఎప్పుడూ ముందుంటుందని జై షా అన్నారు. 'నీరజ్ చోప్రా వంటి ఒలింపిక్ ప్లేయర్‌లకు కూడా దీన్ని అందుబాటులో ఉంచబోతున్నాం' అని బీసీసీఐ కార్యదర్శి ఓ జాతీయ మీడియా సంస్థకి తెలిపారు. నేషనల్ క్రికెట్ అకాడమీ (%చీజూ%) బెంగళూరులో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నగరంలో కొత్త ఎన్ సీఈ కూడా దాదాపు పూర్తయింది. వచ్చే నెలలో దీనిని ప్రారంభించనున్నారు. బీసీసీఐ యొక్క అతిపెద్ద ప్రాజెక్ట్‌లలో హై పెర్ఫార్మెన్స్ సెంటర్ కూడా ఒకటి. ఇటీవల జై షా నీరజ్ చోప్రాను కలిశారు. అప్పుడు బీసీసీఐ కార్యదర్శి డబుల్ ఒలింపిక్ పతక విజేత నీరజ్‌తో మాట్లాడుతూ.. క్రికెటర్లు కానివారికి కూడా అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఇప్పుడు జే షా తన వాగ్దానాన్ని నెరవేర్చారు.





PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).